# నిజం చెపుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

సూర్యాపేట | సోమవారం | 28-04-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:57 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## పాకిస్థాన్ తో యుద్ధం...

ఇటీవల జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో 26 మంది అమాయకుల ప్రాణాలను బలిగొన్న ఉగ్రదాడి నేపథ్యంలో, పాకిస్థాన్‌తో యుద్ధం గురించి తాను చేసిన వ్యాఖ్యలపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నేడు స్పష్టతనిచ్చారు. యుద్ధం ఎప్పుడూ మంచిది కాదని, అయితే దేశ భద్రతను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని ఆయన

## వంద శాతం రాబోయేది
# బీఆర్ఎస్ ప్రభుత్వమే...

- తెలంగాణ ఉద్యమ ప్రస్థానం, ఎదురైన అవమానాలు ప్రస్తావించిన కేసీఆర్

- ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ
- భారీగా తరలివచ్చిన జనం
- ఈ ప్రభంజనాన్ని ఎవరూ ఆపలేరన్న కేసీఆర్..
- పోలీసుల తీరుపై ఆగ్రహం
- కాంగ్రెస్ పార్టీ అప్పుడూ విలనే... ఇప్పుడూ విలనే
- వరంగల్ ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ
- పార్టీ అధినేత కేసీఆర్ ప్రసంగం.
- పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అద్భుతంగా నిర్మించామని వ్యాఖ్య.
- అమరవీరులకు నివాళి, వరంగల్ గడ్డ ప్రాశస్త్యంపై వ్యాఖ్యలు





బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు (కేసీఆర్) కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఆనాడైనా, ఈనాడైనా, ఏనాడైనా తెలంగాణకు అసలైన విలన్ నెంబర్ వన్ కాంగ్రెస్ పార్టీయేనని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకల సందర్భంగా వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఆదివారం నిర్వహించిన భారీ బహిరంగ సభలో కేసీఆర్ పాల్గొన్నారు%ౖ

వరంగల్,ఏప్రిల్27,(నిజం చెపుతాం)ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. తెలంగాణ ఉద్యమ చరిత్రను, కాంగ్రెస్ పార్టీ పాత్రను కేసీఆర్ తన ప్రసంగంలో ప్రధానంగా ప్రస్తావించారు. "తెలంగాణ హైదరాబాద్ స్టేట్‌గా ఉన్నప్పుడు, ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా బలవంతంగా ఆంధ్రతో కలిపింది కాంగ్రెస్ పార్టీ, ఆనాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ" అని కేసీఆర్ ఆరోపించారు. 1969లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడినప్పుడు, నాటి ఇందిరాగాంధీ ప్రభుత్వం 400 మంది తెలంగాణ బిడ్డలను పిట్టల్లా కాల్చి చంపిందని ఆయన విమర్శించారు.తెలంగాణ ఉద్యమ సమయంలో కాంగ్రెస్, టీడీపీ నేతల వైఖరిని కూడా కేసీఆర్ తప్పుబట్టారు. "ఆనాడు కాంగ్రెస్, టీడీపీలలో ఉన్న నాయకులు పదవుల కోసం పెదవులు మూశారే తప్ప, ఏనాడూ తెలంగాణ కోసం నోరు తెరిచి కొట్లాడలేదు. గులాబీ జెండా ఎగిరే వరకు కనీసం తెలంగాణ సోయిని కూడా వారు ప్రదర్శించలేకపోయారు" అని అన్నారు. బీఆర్ఎస్ బిడ్డలే తెలంగాణ కోసం పదవులను త్యాగం చేశారని, కానీ కాంగ్రెస్ నాయకులు పదవుల కోసం తెలంగాణను ఆగం చేశారని కేసీఆర్ పేర్కొన్నారు.చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోశాసనసభలో 'తెలంగాణ' పదాన్నే నిషేధించారని, స్పీకర్ ద్వారా రూలింగ్ ఇప్పించారని ఆయన గుర్తు చేసుకున్నారు.

## తెలంగాణ నూతన
# సీఎస్ గా కె.రామకృష్ణారావు

- ప్రస్తుత సీఎస్ శాంతికుమారి పదవీకాలం ఏప్రిల్ 30తో ముగింపు
- ముందుగానే నూతన సీఎస్ నియామక ప్రక్రియ పూర్తి చేసిన తెలంగాణ సర్కారు
- కె.రామకృష్ణారావు 1991 బ్యాచ్ ఐఏఎస్ అధికారి



హైదరాబాద్,ఏప్రిల్27,(నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్)గా సీనియర్ ఐఏఎస్ అధికారి కె.రామకృష్ణారావు నియమితులయ్యారు

## పహల్గామ్ ఉగ్రదాడి కేసు
# దర్యాప్తు ఎన్ఐఏకి అప్పగింత

- 26 మంది మృతి చెందిన ఘటనపై కేంద్ర హోం శాఖ ఆదేశాలు
- ఏప్రిల్ 23 నుంచే ఘటనా స్థలంలో ఎన్ఐఏ బృందాలు
- ప్రత్యక్ష సాక్షుల విచారణ, ఆధారాల సేకరణ ముమ్మరం
- ఉగ్ర కుట్రను ఛేదించే లక్ష్యంతో సమగ్ర విచారణ



జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఇటీవల జరిగిన ఘోర ఉగ్రదాడి కేసు దర్యాప్తు బాధ్యతలను జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) స్వీకరించింది. ఈ దాడిలో ఒక నేపాల్ జాతీయుడితో సహా మొత్తం 26 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు ఈ కేసును ఎన్ఐఏకి బదిలీ చేసినట్లు అధికారిక ప్రకటన వెలువడింది.

## కస్తూరి రంగన్‌కు ప్రధాని మోదీ నివాళి..



ఏప్రిల్27,(నిజం చెపుతాం) భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) మాజీ చైర్మన్, ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ కృష్ణస్వామి కస్తూరి రంగన్ మృతి పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయనకు నివాళులర్పించారు. ఆదివారం తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్' 121వ ఎపిసోడ్‌లో మాట్లాడుతూ.. దేశం ఒక గొప్ప శాస్త్రవేత్తను కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.శాస్త్ర, విద్యా రంగాలకు, ముఖ్యంగా భారత అంతరిక్ష కార్యక్రమాన్ని ఉన్నత శిఖరాలకు చేర్చడంలో కస్తూరి రంగన్ చేసిన విశేష కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుందని ప్రధాని మోదీ అన్నారు.



## ఉగ్రదాడి దోషులను
# వదిలిపెట్టం

- పహల్గామ్ ఉగ్రదాడిపై ప్రధాని మోదీ తీవ్ర స్పందన
- దాడికి పాల్పడిన వారికి, కుట్రదారులకు కఠిన శిక్ష తప్పదని హెచ్చరిక
- బాధితుల కుటుంబాలకు తప్పక న్యాయం చేస్తామని హామీ
- కశ్మీర్‌లో శాంతి, అభివృద్ధిని చూసి శత్రువులు కుట్ర పన్నారు
- ఉగ్రవాదంపై పోరులో దేశ ఐక్యతే కీలకమని మోదీ ఉద్ఘాటన

న్యూఢిల్లీ,ఏప్రిల్27,(నిజం చెపుతాం) జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో అమాయక పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు. ఈ అమానవీయ చర్యకు పాల్పడిన ఉగ్రవాదులకు, దీని వెనుకున్న కుట్రదారులకు అత్యంత కఠినమైన శిక్ష తప్పదని ఆయన గట్టిగా హెచ్చరించారు. బాధితుల కుటుంబాలకు తప్పకుండా న్యాయం జరుగుతుందని ప్రధాని భరోసా ఇచ్చారు. ఆదివారం తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్' 121వ ఎపిసోడ్‌లో జాతినుద్దేశించి ప్రసంగిస్తూ మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు.ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి ప్రతి భారతీయుడినీ కలచివేసిందని ప్రధాని ఆవేదన వ్యక్తం చేశారు. "ఈరోజు మీతో నా మనసులోని మాట పంచుకుంటున్న వేళ, నా హృదయం తీవ్ర వేదనతో నిండి ఉంది. పహల్గామ్ ఉగ్రదాడి ప్రతి పౌరుడి హృదయాన్ని గాయపరిచింది. బాధితుల కుటుంబాల పట్ల ప్రతి భారతీయుడూ తీవ్ర సానుభూతి వ్యక్తం చేస్తున్నాడు. ఏ రాష్ట్రానికి చెందిన వారైనా, ఏ భాష మాట్లాడే వారైనా, ఈ దాడిలో తమ ఆత్మీయులను కోల్పోయిన వారి బాధను అనుభవిస్తున్నారు" అని మోదీ తెలిపారు.



## సత్యసాయి జిల్లా గుడిబండలో
# చిరుతల కలకలం

ఏప్రిల్27,(నిజం చెపుతాం) శ్రీ సత్యసాయి జిల్లా గుడిబండ మండల కేంద్రం సమీపంలో చిరుతపులుల సంచారం స్థానిక ప్రజలను తీవ్ర భయాందోళనకు గురిచేస్తోంది. గ్రామానికి అత్యంత సమీపంలో ఉన్న కొండపై చిరుతలు గుంపులుగా సంచరిస్తున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. ఈ పరిణామంతో గుడిబండ వాసులు కంటిమీద కునుకు లేకుండా గడుపుతున్నారు.గ్రామానికి దగ్గరలోని కొండ ప్రాంతంలోని పొదల్లో చాలా కాలంగా 3 చిరుతలు ఆవాసం ఏర్పరుచుకున్నాయని స్థానికులు తెలిపారు. పగటిపూట కొండపైనే ఉంటున్న చిరుతలు, రాత్రి సమయాల్లో ఆహారం కోసం గ్రామ పరిసరాల్లోకి వస్తున్నాయని వారు పేర్కొంటున్నారు. ముఖ్యంగా నివాస ప్రాంతాలకు సమీపంలోకి వచ్చి పశువులపై దాడులకు పాల్పడుతుండటంతో పశుపోషకులు ఆందోళన చెందుతున్నారు.



## తిరువనంతపురం ఎయిర్‌పోర్ట్‌కు
# బాంబు బెదిరింపు...

- ఈ ఉదయం ఈ-మెయిల్ ద్వారా బెదిరింపు
- విమానాశ్రయంలో భద్రతా సంస్థల ముమ్మర తనిఖీలు
- టెర్మినళ్లలో బాంబు నిర్వీర్య దళాల సోదాలు

## రాష్ట్ర అప్పులకు గత బీఆర్ఎస్
# ప్రభుత్వమే కారణం

- మంత్రులు పొంగులేటి, సీతక్క, జూపల్లి, పొన్నం తీవ్ర విమర్శలు
- కేసీఆర్ మనసు విషంతో నిండిందని, కాంగ్రెస్‌ను విలన్‌గా చిత్రీకరించారన్న పొంగులేటి
- అధికారం పోయిన అక్కసుతోనే కేసీఆర్ విమర్శలు చేస్తున్నారన్న మంత్రి సీతక్క
- కేసీఆర్‌లో ఇంకా గర్వం తగ్గలేదన్న జూపల్లి



బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీ రజతోత్సవ సభలో చేసిన ప్రసంగంపై రాష్ట్ర మంత్రులు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేసీఆర్ మనసంతా విషంతో నిండిపోయిందని, ఆయన ప్రసంగంలో కాంగ్రెస్‌ను విలన్‌గా చూపించడం తప్ప మరేమీ లేదని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఘాటుగా విమర్శించారు.

## మావోల భారీ సొరంగం
# బట్టబయలు

సుమారు 1000 మంది తలదాచుకునే సామర్థ్యం, నీటి వసతి ఉన్నట్లు నిర్ధారణ

- తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు కర్రెగుట్టలో భారీ మావోయిస్టు సొరంగం గుర్తింపు
- ఆపరేషన్ కగార్ లో భాగంగా ఆరో రోజూ కొనసాగుతున్న కూంబింగ్
- బలగాల రాకకు ముందే మావోయిస్టులు స్థావరం మార్చినట్లు అనుమానం
- ప్రతికూల వాతావరణంలోనూ కొనసాగుతున్న భద్రతా బలగాల ఆపరేషన్



ఏప్రిల్27,(నిజం చెపుతాం) తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని దండకారణ్యం కర్రెగుట్ట ప్రాంతంలో కొనసాగుతున్న 'ఆపరేషన్ కగార్'లో కీలక పరిణామం చోటుచేసుకుంది. మావోయిస్టులకు చెందిన ఒక భారీ సొరంగాన్ని భద్రతా బలగాలు గుర్తించాయి. గత ఆరు రోజులుగా విస్తృతంగా కొనసాగుతున్న కూంబింగ్ ఆపరేషన్‌లో భాగంగా ఈ రహస్య స్థావరం వెలుగు చూసింది.

## వరంగల్ రాజతోత్సవ సభకు భారీగా కార్లు,బైక్ ర్యాలీతో బయలుదేరిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దాసరి లవలేష్





సంస్థాన్ నారాయణపురం,పుట్టపాక,ఏప్రిల్ 27,(నిజం చెపుతాం):నల్గొండ జిల్లా మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం మండలం పుట్టపాక గ్రామంలో బి ఆర్ ఎస్ నాయకులు దాసరి లవలేష్ ఆధ్వర్యంలో దాదాపు 50 కార్లతో జై తెలంగాణ అంటూ నినాదాలు చేస్తూ కెసిఆర్ వరంగల్ భారీ సభకు బయలుదేరారు.ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం మండలం పుట్టపాక గ్రామానికి చెందిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దాసరి లవలేష్ మాట్లాడుతూ ఈ తెలంగాణ రాష్ట్రానికి కెసిఆర్ పాలన శ్రీరామరక్ష అంటూ ఈ దుర్మార్గపు కాంగ్రెస్ పాలన రైతు,విద్యార్థి యువజన వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వమని త్వరలోనే ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించడం ఖాయమని రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వం అని ప్రజలు అంతా బిఆర్ఎస్ వైపే ఉన్నారని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలకు ఇతరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆర్.కె హాస్పిటల్,చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు

**- గత పది సంవత్సరాలుగా పల్లె పల్లకి వైద్యం సేవలు**
**- మురిపిరాల గ్రామంలో 119వ ఉచిత వైద్య శిబిరం**
**- ఆర్.కె హాస్పిటల్ అధినేత డాక్టర్ చావా అశ్లేష రాజ్ కుమార్**





యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 27(నిజం చెపుతాం)గత పది సంవత్సరాలుగా పల్లె పల్లకి వైద్యం కార్యక్రమంలో భాగంగా వివిధ గ్రామాలలో ఉచిత వైద్య శిభిరాలు నిర్వహిస్తూ..నేడు 119వ ఉచిత వైద్య శిభీరాన్ని ఆత్మకూరు మండల పరిధిలోని మురిపిరాల గ్రామంలో శ్రీ ఆర్.కె హాస్పిటల్,చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.మండే ఎండల్లో సైతం గ్రామాలకు వెళ్లి 220 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి గ్రామ ప్రజలకు అవసరమగు మందులను పంపిణీ చేశారు. ఇటువంటి సేవ దృక్పథం కలిగి ఉన్న డాక్టర్ చావా రాజ్ కుమార్ ని గ్రామ సర్పంచ్ వారి సేవలను ఉద్దేశించి మండే ఎండల్లో కూడా గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించాలని కోరుకున్న మీ సేవా దృక్పథానికి వరుణడు కూడా సహకరించి వాతావరణాన్ని అనుకూలించేలా చేశాడని కొనియాడారు, మానవసేవయే మాధవసేవ అనే మాటని డాక్టర్ చావా రాజ్ కుమార్,చావా ఫౌండేషన్ ద్వారా నిజం చేస్తూ.. ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వాటిలో పల్లె పల్లెకి వైద్యం కార్యక్రమం విజయవంతంగా 10 సంవత్సరాల నుండి నిర్వహిస్తూ...ఎంతో మంది పేద ప్రజలకు వారికి ఉన్న దీర్ఘకాలిక సమస్యలకు చక్కటి పరిష్కారాన్ని అందించినందుకు వారి తమ గ్రామం తరపున డాక్టర్ చావా రాజ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ చావా రాజ్ కుమార్ మాట్లాడుతూ...చాలామంది పేద ప్రజలు వారికి ఉన్న సమస్యలు గురించి అవగాహన లేక చిన్నగా ఉన్నప్పుడే వాటికి సరైన సమయంలో ట్రీట్మెంట్ అందించక అవి ముదిరి ముదిరి విపరీతమైన సమస్యలుగా మారి వారి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని అటువంటి నష్టాలు కుటుంబాలలో జరగకుండా ఉండేందుకే సమయం ప్రయత్నం అని గ్రామాలలో ఉన్న పేద ప్రజలకుకి ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించాలని తమ ఈ ప్రయత్నం అని తెలియజేశారు.

## సిపిఎం ఆధ్వర్యంలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయండి

**- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ పిలుపు.**

తుర్కపల్లి, ఏప్రిల్ 27(నిజం చెపుతాం) :యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా సమస్యల సాధనకై ఏప్రిల్ 28 న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో జరిగే మహాధర్నాలో ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు.ఆదివారం రోజునా సిపిఎం మండల పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సభ్యులు కొక్కొండ లింగయ్య అధ్యక్షతన మండల కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో బట్టుపల్లి అనురాధ పాల్గొని మాట్లాడుతూ జిల్లా పార్టీ కార్యాలయం నుండి కలెక్టరేట్ కార్యాలయం వరకు సిపిఎం పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు,ప్రజలు పాదయాత్రగా చేరుకొని, జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రజా సమస్యల సాధనకై మహా ధర్నా చేయడం జరుగుతుందని,ఈ కార్యక్రమం లో ప్రజలు భారీ ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలనీ కోరారు. ప్రజా సమస్యలపై పాలకులకు సమగ్ర ప్రణాళిక లేక అనేక సమస్యలు పెండింగ్ లో ఉన్నవి పాలకులు మారుతున్న పాలనా తీరు మారడం లేదని, ప్రాధాన్యత క్రమంలో చేపట్టాల్సిన పనులను ఏళ్ల తరబడి నాన్చుతున్నారని విమర్శించారు. జిల్లాలో బస్వాపురం, గంధ మల్ల, ప్రాజెక్ట్ లు నిర్ణీత గడువులో పూర్తి చేసి ఈ ప్రాంతానికి సాగునీరు అందించాలి అని డిమాండ్ చేశారు జిల్లాలో గత 10 ఏళ్లలో ఏ ఒక్కరికి ఇంటి స్థలాలు ఇవ్వలేదు ఈ ప్రభుత్వమైనా ఇంటి స్థలాలు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఇండ్లు కట్టిస్తారని అని ఎదురుచూసిన ప్రజలకు మొండిచేయి ఎదురవుతున్న పరిస్థితి ఉందని అన్నారు.ఎన్నికల్లో హామీలు ఇచ్చినటువంటి ఆరు గ్యారంటీలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని,ఇందిరమ్మ ఇండ్లలో,ఇందిరమ్మ కమిటీల పేరుతో రాజకీయ జోక్యాన్ని నివారించి ప్రభుత్వ అధికారులే అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్, మండల కమిటీ సభ్యులు గడ్డమీది నరసింహ,తలారి మాతయ్య, తూటి వెంకటేశం,ఆవుల కలమ్మ,కడియాల నాగులు,గుండెబోయిన వెంకటేశం,తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సాయం అందజేసిన కురుమ యువ చైతన్య సమితి



రాజపేట,ఏప్రిల్ 27(నిజంచెవుతాం) రాజపేట మండలం రేణిగుంట గ్రామంలో ఇటీవల పిడుగుపాటుకు గురై బండి మల్లయ్యకు చెందిన 50 గొర్రెలు మరణించడంతో ఉపాధి కోల్పోయిన ఆ కుటుంబానికి చెంగిచెర్ల కురుమ యువ చైతన్య సమితి కురుమ సంఘం సహకారంతో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గొరిగే నరసింహ కురుమ 23 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మల్లయ్య కుటుంబానికి మా సంఘం ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండలం కురుమ సంఘం అధ్యక్షుడు వస్పరి సుధాకర్,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు జూకంటి ప్రవీణ్ కుమార్,చెంగిచెర్ల కేవైసీఎస్ అధ్యక్షులు కడకంచి కిరణ్,చెంగిచెర్ల కురుమ సంఘం అధ్యక్షులు గుడుగుంట్ల పర్వతాలు, ప్రధాన కార్యదర్శి సీర వెంకటేష్,ఉపాధ్యక్షులు కడకంచి బీరయ్య,వైస్ చైర్మన్ నారిగే రమేష్, కురుమ సంఘం నేతలు దయ్యాల శ్రీను, కోరే వీరయ్య, పోసుగొండ రాములు,కోరే మల్లేశం,బండి శ్రీను,పోసుగొండ బాబు, పోసుగొండ మధు,నోముల యాదగిరి,జల్లి సిద్దులు,చిందం భాస్కర్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ నుండి ఆలేరుకు మళ్లీ బస్సును పునర్ ప్రారంభించాలి

మోటకొండూరు: ఏప్రిల్ 27(నిజం చెపుతాం) మోటకొండూరు మండల పరిధిలోని ముత్తిరెడ్డి గూడెంలో రాయగిరి మోత్కూర్ ప్రధాన రహదారిపై అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షుడు ఆడెపు శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ...నూతన మోటకొండూరు మండలం ఏర్పడి ఆరు సంవత్సరలు కావస్తున్న నేటికీ రవాణా సౌకర్యం లేకపోవడం ప్రజలు చాలా ఇబ్బంది గురవుతున్నారు. మండలానికి ఎనిమిది కిలోమీటర్ల దూరంలో చాడా రెవిన్యూ పరిధిలో ముత్తిరెడ్డిగూడెం కొండాపురం నాంచారి పేట కదిరేనిగూడెం కాటేపల్లి గ్రామ ప్రజలు బస్సు సౌకర్యం లేక వృద్ధులు వికలాంగులు విద్యార్థిని విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు, గతంలో ఉన్న నలగొండ వయా మోటకొండూరు నుండి ఆలేరుకు బస్సు నడిచేది అది ఇప్పుడు నడవడం లేదు దీనిపై స్థానిక ఎమ్మెల్యేకి ఆర్టీసీ అధికారులకు డిఎం, ఆర్ఎంకి ఎన్నో మార్లు విన్నవించడం జరిగింది . నియోజకవర్గ కేంద్రానికి వెళ్లడానికి రాయగిరి నుండి బయలుదేరడం జరుగుతుంది ఇట్టి విషయాన్ని దృష్టిలో ఉంచుకొని తక్షణమే బస్సును పునః ప్రారంభించాలని కోరుతున్నాము ఇట్టి కార్యక్రమంలో బి ఎస్ పీ నియోజకవర్గ ఇన్చార్జి గంధ మల్ల లింగస్వామి. బి ఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఈరగాని శ్రీనివాస్ గౌడ్ ముత్తిరెడ్డిగూడెం గ్రామ శాఖ కార్యదర్శి గందమల్ల పాండు,బొడిగ భాస్కర్ గౌడ్,భవన నిర్మాణ కార్మికులు విసం అంజయ్య,బోడ అంజయ్య, బిఆర్ఎస్ యువజన నాయకులు గజ్జెల్లి స్వామి,సకినాల రవి, కాటిక సత్తయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు చిట్టిగల ఉప్పలయ్య, ఆడేపు బిక్షపతి,గంధ మల్ల సందీప్,గంధ మల్ల యాదగిరి, కిష్టయ్య, ఆడెపు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



## నూతన గౌడ యువజన సంఘం కమిటీ ఎన్నిక

మోటకొండూరు: ఏప్రిల్ 27(నిజం చెపుతాం) మోటకొండూరు మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామంలో నూతన గౌడ యువజన సంఘం కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా బబ్బురి మనోజ్ కుమార్,ఉపాధ్యకులుగా నల్లమాస మనోజ్ కుమార్,ఆలేటి నవీన్, జనరల్ సెక్రటరీగా నల్లమాస ప్రవీణ్,సెక్రటరీ బబ్బురి మధు,ట్రెజరర్ శిగ సుధాకర్,కల్చరల్ కోఆర్డినేటర్ గా శిగ శ్రీనాథ్,కోల భాను,సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా రంగు జాంగిర్,కోల భువన్,బాలాజీ,సంఘం గౌరవ సభ్యులుగా మల్లం శ్రీనివాస్,శిగ సాయి,శివ దయాకర్,మాటూరి నాగరాజ్,రంగు మహేష్, సంఘం ముఖ్య సలహాదారులుగా యావగాని వెంకటేష్,నల్లమాస శివ,నల్లమాస మహేష్ బబ్బురి సాయినాథ్,కోల భరత్ లను గౌడ సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## వృత్తి విద్య కోర్సులో రాష్ట్రస్థాయి ర్యాంకు






మునుగోడు ఏప్రిల్ 27 (నిజం న్యూస్): మునుగోడు మండల కేంద్రానికి చెందిన పేదింటి విద్యా కుసుమం దుబ్బ సాయి శ్రీ వర్షిత్ మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల కళాశాలలో వృత్తి విద్య కోర్సును పూర్తిచేసి 991/1000 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో నిలిచారు.ఈ నెల 25వ తారీఖు శనివారం రోజున హైదరాబాదు తెలంగాణ టూరిజం ప్లాజా లో ఏర్పాటు చేసిన వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ హైదరాబాద్ వారు ఇంటర్మీడియట్ ప్రతిభ పురస్కారాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా విద్యార్థిని,విద్యార్థులకు ప్రతిభ పురస్కారంతో పాటు పదివేల రూపాయల నగదు చెక్కులను అందజేశారు.సుమారు 200 మంది విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించినందుకు ఆయన ప్రతి ఒక్కరికి శుభాభినందనలు తెలిపారు.విద్యార్థి దశ నుండే చదువు మీద ఆసక్తి ఉంటే ఎన్నో ఉన్నతమైన పదవులను ఛేదించవచ్చని అత్యున్నతమైన పదవులు కూడా సాధించవచ్చని విద్యార్థులకు సూచన చేశారు. ప్రస్తుత 2024-25 విద్యా సంవత్సరం 84 శాతం పై చిలుకు బీసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించారని ఈ ప్రతిభకు కారణం ఉపాధ్యాయులేనని వారిని పొగడారు.ఈ కార్యక్రమంలో సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శ్రీధర్, టూరిజం శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ స్మిత సబర్వాల్ ఐఏఎస్,బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాలా మాయాదేవి ఐఏఎస్,బీసీ గురుకులాల సెక్రటరీ సైదులు,మహాత్మ జ్యోతిబాపూలే కళాశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## తుక్కాపూరం,గౌస్ నగర్ గ్రామాల్లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 27(నిజం చెపుతాం) భువనగిరి మండల పరిధిలోని తుక్కాపురం, గౌస్ నగర్ గ్రామాల్లో ఏఐసిసి,పీసీసీ,డిసిసి పిలుపు మేరకు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ బొజ్జ సంధ్యారెడ్డి ఆదేశాల మేరకు భువనగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ హాజరై మాట్లాడుతూ...దేశంలో మనువాద సంస్కృతిని పెంపొందించేందుకు బిజెపి పార్టీ ప్రయత్నిస్తుందని, భారతదేశ స్వాతంత్ర సమరయోధులు రాజ్యాంగ నిర్మాతలను విస్మరిస్తూ రాజకీయ పబ్బం గడుపుతున్నారని అన్నారు. మహాత్మా గాంధీ,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరం పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కనుకుంట్ల రేఖ బాబురావు,మాజీ వైస్ ఎంపిపి మోడేపు శ్రీనివాస్,యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్, మండల ప్రధాన కార్యదర్శి కోట మహేందర్,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడుమేకల మహేష్ యాదవ్, ఎన్.ఎస్.యు.ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సురుపంగ చందు,తుక్కపురం గ్రామ శాఖ అధ్యక్షులు జక్కుల ఉప్పలయ్య యాదవ్, గౌస్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షులు గడసంధుల కృష్ణ,మండల నాయకులు పాక వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




## చలో వరంగల్ కేసిఆర్ సభకు బయలుదేరిన వాచ్యతండా బిఆర్ఎస్ పార్టీ నాయకులు

సంస్థాన్ నారాయణపురం,వాచ్య తండా,ఏప్రిల్27,( నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని వాచ్యతండాలో కెసిఆర్ నిర్వహిస్తున్న చలో వరంగల్ భారీ బహిరంగ సభకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ జెండాలు ఎగరవేసి సభకు బయలుదేరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రాజు,బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు రాజు నాయక్,రవి,రాజా,శ్రీను,కృష్ణ,గోట్యా హనుమంతు,పాండు,ప్రవీణ్,సుమన్,

# చలో వరంగల్ కేసిఆర్ సభకు బయలుదేరిన వాచ్యతండా బిఆర్ఎస్ పార్టీ నాయకులు

సంస్థాన్ నారాయణపురం,వాచ్య తండా,ఏప్రిల్27,( నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని వాచ్యతండాలో కెసిఆర్ నిర్వహిస్తున్న చలో వరంగల్ భారీ బహిరంగ సభకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ జెండాలు ఎగరవేసి సభకు బయలుదేరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రాజు,బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు రాజు నాయక్,రవి,రాజా,శ్రీను,కృష్ణ,గోట్యాహనుమంతు,పాండు,ప్రవీణ్, సుమన్,బుజ్జి,శోభ,సుగుణ,రామకోటి,కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు



# భారీ బహిరంగ సభకు బయలుదేరిన బిఆర్ఎస్ శ్రేణులు

వలిగొండ ఏప్రిల్ 27 (నిజం చెపుతాం) వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయడానికి మండల పరిధిలోని వెల్వర్తి గ్రామం నుండి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆదివారం అధిక సంఖ్యలో బయలుదేరారు. అంతకుముందు బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కలుకూరి రాములు పార్టీ జెండా ఆవిష్కరణ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ స్థాపించి 25వ సంవత్సరానికి అడుగెడుతున్న సందర్భంగా భారీ రజోత్సవ సభకు బయలుదేరి విజయవంతం చేయాలని కోరారు. బహిరంగ సభకు బయలుదేరిన వారిలో గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి నాగిళ్ల యాదయ్య, ఉపాధ్యక్షులు పిట్టల కుమార్, బూడిద స్వామి, నానమాల ఉప్పలయ్య, చెవ్వ వెంకటేశం, కాసుల పెద్దలు, భీమగాని వెంకటేశం, కూచిమల్ల నాగేష్, మల్లం నరేష్, గట్టు



పాపయ్య, మద్దెల సంజీవ, ఎడవెల్లి రవి, బూడిద నరసింహా, కూచి రాము, ఎడవెల్లి శేఖర్, కార్యకర్తలు తరలి వెళ్లారు.

# చౌటుప్పల్‌లో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ

**- బిఆర్ఎస్ రజితోత్సవ సభకు బస్సులు ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి**

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)పార్టీ జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. మునుగోడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వరంగల్ లోని ఎల్కతుర్తి లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు బయలుదేరే బస్సులకు జెండా ఊపి ప్రారంభించారు.పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో బస్సుల్లో వరంగల్‌కు బయలుదేరి వెళ్లారు.ఈ సందర్భంగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ సాధించిన విజయాలను ప్రజలకు తెలియజేయడం, రాబోయే కాలంలో పార్టీ అభివృద్ధి ప్రణాళికలను వివరించడం కోసం ఈ సభ ఎంతగానో అవసరమని పేర్కొన్నారు.చౌటుప్పల్ ప్రాంతం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో మునిగిపోయింది.



కార్యకర్తలు, నాయకులు సభ విజయవంతానికి పెద్ద ఎత్తున స్పందించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ రెడ్డి,మాజీ జడ్పిటిసి,పెద్దింటి బుచ్చిరెడ్డి,గ్రంథాలయ మాజీ చైర్మన్ ఊడుగు మల్లేష్ గౌడ్,తాడూరి పరమేష్ గౌడ్, నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ శంకర్ నాయక్ పాల్గొన్నారు





మాడుగుల పల్లి ఏప్రిల్ 27 (నిజం చెప్తాం) మాడుగుల పల్లి మండలంలో టి యు డబ్ల్యూ జె ఐ జే యు జర్నలిస్టుల సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ శంకర్ నాయక్ పాల్గొన్నారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విలేకరులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం జర్నలిస్టుల అందరికీ ఇండ్ల స్థలాలు హెల్త్ కార్డులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వచ్చే విధంగా చేస్తామని హామీ ఇచ్చారు విలేకరులు ప్రజలకు ప్రభుత్వం చేస్తున్నటువంటి పథకాల గురించి తెలిపేది జర్నలిస్టులు అని తెలిపారు ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల జిల్లా అధ్యక్షులు జిల్లా కార్యదర్శి మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్ రెడ్డి మాజీ జెడ్పిటిసి పుల్లెంల సైదులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గడ్డం పురుషోత్తం రెడ్డి కొండేటి మల్లయ్య. జర్నలిస్టుల అధ్యక్షులు షేక్ రసూల్ ప్రధాన కార్యదర్శి రాంబాబు నాగరాజు గడ్డమీద సైదులు సురేందర్ సైదులు రవి శీను పాల్గొన్నారు

# కష్టాలల్లో ఉన్న ప్రతి కార్యకర్తను ఆదుకుంటాం

**- రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్ యాదవ్**

ఏటూరునాగారం నిజం న్యూస్ ఏప్రిల్ 27 : కాంగ్రెస్ పార్టీ విజయం కోసం తనతో కలిసి పనిచేసిన ప్రతి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం రాష్ట్ర మంత్రి ధనసరి సీతక్క, జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనలతో రోడ్డు ప్రమాదంలో గాయపడిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గంట తాగూర్ను శ్రీనివాస్ పార్టీ నాయకులతో కలిసి పరామర్శించారు. మండలంలోని చిన్నబోయినపల్లి గ్రామానికి చెందిన కమిటీ యువ అధ్యక్షుడు తాగూర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా, ఆయనను పరామర్శించి రూ.7వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. కష్టాలల్లో ఉన్న



పార్టీలోని ప్రతి కార్యకర్తను ఆదుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు ప్రసాద్, సర్దార్, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ రియాజ్, తిప్పనపల్లి రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి వాసం రాంబాబు, మండల యూత్ కోశాధికారి పొలం వెంకటేష్, నేతాజీ తదితరులు పాల్గొన్నారు.

# పాలకులు ప్రేరేపిస్తున్న కుల మత తత్వాల వ్యతిరేకంగా శ్రమజీవులంతా పోరాడుదాం

**- ఎఐసిటియు జిల్లా అధ్యక్షులు ఎండి మాషుక్**



నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి ఏప్రిల్ 27( నిజం న్యూస్ )నర్సంపేట మున్సిపాలిటీ కార్మికులతో ఎ ఐ సి టి యు జిల్లా అధ్యక్షులు ఎండి మాషుక్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి సర్కార్ సామ్రాజ్యవాదం బహుళ జాతి కంపెనీలకు దాసోహం అంటూ అనేక సంవత్సరాలుగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 రకాల కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా మార్చి వేసి చట్టాలను తీసుకువచ్చింది దీని మూలంగా ఎంతో మంది కార్మికులు అమరత్వం పొంది సాధించుకున్న కార్మిక వర్గ హక్కులను కాలరాశి వేయడం జరుగుతుంది దీనికి తోడుగా హిందుత్వం పేరుతో దేశంలో మైనార్టీలపై దళితులపై ఆదివాసులపై దాడులు చేస్తూ హత్యలు చేస్తూ దేశాన్ని భయాందోళనకు గురి చేస్తున్నారు అలాగే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం బిజెపి తీసుకు వస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలను రైతు వ్యతిరేక చట్టాలను తూచా తప్పకుండా అమలు చేస్తూ కార్మిక వ్యతిరేక రైతు వ్యతిరేక ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నారు అందుకే చికాగో అమరవీరుల రక్తంతో ఎనిమిది గంటల పని దినాన్ని సాధించుకున్న కార్మిక వర్గం మే ఒకటోవా తేదీ ప్రపంచ కార్మికులారా ఏకం కండి పోరాడితే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అంటూ నిడదీస్తూ మరింత బలమైన పోరాటాలను కొనసాగించి వారి త్యాగాలతో సాధించుకున్న హక్కులను కాపాడుకొనుటకు కార్మిక కర్షక ఐక్యతతో ముందుకు సాగుతూ మే 1 న 139 వ మే డే ను మరింత ఉత్సవ పూరితంగా ఘనంగా జరుపుకొని కార్మిక ఐక్యతను చాటి చెప్పాలని కార్మిక వర్గానికి మున్సిపల్ కార్మికులకు పిలుపును ఇవ్వడం జరిగింది అని వారు అన్నారు.

# నూతన భూభారతి- 2025 చట్టంపై విస్తృత ప్రచారం

**- సాంస్కృతిక సారథి పాటల బృందా ల ద్వారా.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27, (నిజం న్యూస్).రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన భూభారతి చట్టం రెవెన్యూ సదస్సులలో సాంస్కృతిక సారథి బృందాలు కొమిరె వెంకన్న, మెరుగు రవీందర్ గౌడ్, గిద్దె రాంనర్సయ్య, బృందాలు విస్తృతంగా సామాన్య ప్రజలకు రైతులకు అర్థమయ్యే రీతిలో భూభారతి చట్టంపై తమ పాటల ద్వారా విస్తృత ప్రచారం కల్పిస్తున్నారు.రెవెన్యూ సదస్సులు ప్రారంభానికి ముందు రైతులను సమీకరించి రైతు వేదికలలో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భూభారతి చట్టం, ఆరు గ్యారంటీల పథకాల అమలు రాజీవ్ యువ వికాసం పథకం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, గ్యాస్, రైతు భరోసా రుణమాఫీ, సన్న బియ్యం పథకం, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత, మహాలక్ష్మి పథకం, ప్రభుత్వం చేపట్టిన అన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలు, ప్రభుత్వం సూచించిన సాహిత్యం పాటలతోపాటు జిల్లా బృందం సభ్యుడు గౌరారపు యుగేందర్, రాసిన వందనమమ్మా తల్లి భూభారతి అనే పాట ద్వారా క్షేత్రస్థాయిలో ప్రజలకు తమ



పాటలు,ఆటలు ప్రదర్శనలు అందరినిఆకట్టుకుంటున్నాయి.ప్రభుత్వ సూచనల మేరకు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల ప్రకారం జిల్లా పౌర సంబంధాల అధికారి పసునూరి రాజేంద్రప్రసాద్, దిశ నిర్దేశంలో షెడ్యూలు ప్రకారం ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందనీ, టీం సభ్యులు కొమిరే వెంకన్న, మెరుగు రవీందర్ గౌడ్, గిద్దె రాంనర్సయ్య, కంబాలపల్లి సత్యనారాయణ, బండ వెంకన్న, తదితర సాంస్కృతిక సభ్యులు తెలిపారు.

# వేసవి సెలవులలో విద్యార్థులు, ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు

**- జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేక సూచనలు**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27, (నిజం న్యూస్).వేసవి సెలవులు ప్రారంభమైన నేపథ్యంలో మాహబూబాబాద్ జిల్లా ఎస్పీ ప్రజలకు కొన్ని కీలక సూచనలు చేశారు.విద్యార్థులు వేసవిలో చల్లదనం కోసం గ్రామాలలోని చెరువులు, కుంటల వద్దకు వెళ్లకుండా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని, ఎటువంటి రక్షణ సదుపాయాలు లేని చోట్ల ఈతకు వెళ్లనీయరాదని స్పష్టం చేశారు. స్నేహితుల ప్రోద్బలంతో అజాగ్రత్త చర్యలకు పాల్పడి ప్రమాదాలకు గురికాకుండా ఉండాలని విద్యార్థులకు హెచ్చరికలు జారీ చేశారు.అలాగే, వేసవి సెలవుల్లో ప్రజలు తమ సొంత ఊర్లకు, వివిధ ప్రదేశాలకు విహారయాత్రలకు వెళ్తున్న సందర్భంలో ఇంటి భద్రత విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు:ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలు, నగదును లాకర్‌లో భద్రపరచాలి లేదా తమ వెంట తీసుకెళ్లాలి.ఇంటి తలుపులకు సెంట్రల్ లాకింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి.ఇంటి లోపల బయట లైట్లు వెలిగించి ఉంచాలి.ఇంటి బయట తాళం వేసే ప్రసక్తి లేకుండా లోపల నుండి గొల్లెంవేసుకోవాలి.ఇంటి వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుని మొబైల్ ద్వారా పర్యవేక్షించవచ్చు.అపార్ట్మెంట్లలో సీసీ కెమెరాలు మరియు వాచ్మన్ లను ఏర్పాటు చేయాలి.గడచిన రోజుల్లో పేపర్, పాల డెలివరీలను నిలిపివేయడం మంచిది.ఇంటి పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా వెంటనే డయల్ 100 కి లేదా దగ్గరి పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలి.ఇంటి పరిధి పోలీస్ స్టేషన్ ఏరియా కానిస్టేబుల్ సెల్ నంబర్లు దగ్గర ఉంచుకోవాలి.మైనర్ పిల్లలకు వాహనాలను ఇవ్వడం చట్టపరంగా నిషిద్ధమని, అలాంటి సందర్భాల్లో తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టం చేశారు. గ్రామాలలో కొత్త వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే, మత్తు పదార్థాల వినియోగం బెట్టింగ్ లాంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలలో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.పోలీసులు యుద్ధ ప్రాతిపదికన రాత్రిపూట పెట్రోలింగ్ ముమ్మరం చేస్తున్నారని, ప్రజలు కూడా తమ భద్రత కోసం పోలీసులకు సహకరించాలని ఎస్పీ కోరారు.జిల్లా ప్రజలందరూ వేసవి సెలవులు సురక్షితంగా గడిపేందుకు ఈ సూచనలు పాటించగలరని మాహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేసారు.

# దండ కారణ్యంలో ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి

**- ఆది వాసులకు రక్షణ కల్పించాలి.**

**- దళిత, గిరిజన, ప్రజా మహిళా సంఘాల డిమాండ్%శ్రీ**

**- గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27,( నిజం న్యూస్).స్థానిక డాక్టర్ బి ఆర్అంబేద్కర్ విగ్రహం ముందు దండకరణ్యం లో ఆపరేషన్ కగార్ ఆపాలని, ఆదివాసులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.ఎం ఆర్ పి ఎస్, ఎంఎస్ఎఫ్, ఎంఎంఎస్, వి హెచ్ పి ఎస్, ఎల్ హెచ్ పి ఎస్, ఆదివాసీ హక్కుల పోరాట సమితి, మాల మహానాడు,ఎం ఈ టి, జి.ఎస్.సి.వి సంఘాల నాయకులు పాల్గొని, ఆదివాసులను రక్షించాలని, శాంతి చర్చలు జరుపాలని వారు డిమాండ్ చేశారు. గుగులోతు కిషన్ నాయక్ మాట్లాడుతూ, సంపద కోసం, కార్పొరేట్ సంస్థ ల కోసం దండకారణ్యం లో ఉన్న ఆది వాసులను ఆపరేషన్ కగార్ పేరుతో హననం చేస్తున్నారు. వేలాది ఆదివాసుల గ్రామాలపై అమానుష దాడులు నిర్వహిస్తూ అటవీ సంపదను కొల్లాగొడుతున్నారు.కార్పొరేట్ కోసం మావోయిస్టు ల పేరుతో ఏరివేతలో భాగంగా పసి పాప నుండి పండు ముసలి వరకు ఉన్న ఆదివాసులపై మారణ హెూమం ఆపాలని ఆదివాసులకు రాజ్యాంగబద్ధంగా ఉన్న చట్టాలు పిసా, 1/70,5,6,షెడ్యూల్, అటవీ హక్కుల చట్టం ఎన్నో చట్టాలు ఉన్న వాటిని కాలరాసి అమాయకపు ఆదివాసులకు బలిచేయడం ఎంత



వరకు సమంజసం అని వారు అన్నారు. గత 4రోజులు గా కర్రే గుట్ట ప్రాంతాన్ని మోహరించిన కేంద్ర బలగాలను వెనకకు తీసుకోవాలని మావోయిస్టులతో శాంతి చర్చలు జరుపాలని అమాయకపు ఆదివాసులపై దౌర్జన్యం, మారణ హెూమాన్ని ఆపాలని ప్రజా సంఘ నాయకులు డిమాండ్ చేశారు.ఆదివాసులను రక్షించి –అటవీ సంపద ను కాపాడండిఎం ఆర్ ఎస్ పి జాతీయ కార్యదర్శి గుగ్గిళ్ల పిరయ్య, ఆదివాసుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్, ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ కార్యదర్శి గుగులోతు హరి నాయక్, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్,ఎం ఎస్ పి నాయకురాలు రజియా, రేణుక, సోమరాపు ఐలయ్య, భూక్యా సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఉద్యోగాల కల్పనే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

- నిరుద్యోగుల పక్షాన నిలబడాలనే ఉద్దేశంతో ఈ మెగా జాబ్ మేళా..
- ప్రైవేట్ రంగంలోనూ ఉద్యోగావకాశాలను కల్పించేందుకు కృషి..
- మార్పులకు అనుగుణంగా యువతలో సాంకేతిక నైపుణ్యం పెంపొందించాల్సిన అవసరం ఉంది..
- భవిష్యత్తులోనూ ప్రతి ఆరు నెలలకొకసారి జాబ్ మేళాల ఏర్పాటు..
- భూపాలపల్లిలో నిర్వహించిన జాబ్ మేళాలో ఎమ్మెల్యే జీఎస్సార్..

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఏప్రిల్ 27: రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి, ఉద్యోగావకాశాలను కల్పించడమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం భూపాలపల్లి లోని పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన జాబ్ మేళా కార్యక్రమంలో టాస్క్ సీఈవో శ్రీకాంత్ సిన్హా, టాస్క్ ప్లేస్ మెంట్ డైరెక్టర్ ప్రదీప్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే లతో కలిసి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ముందుగా సరస్వతీ దేవి చిత్రపటం వద్ద ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జాబ్ మేళా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ... పదో తరగతి, ఇంటర్మీడియట్ ,ఐటీఐ, డిప్లొమా, బీటెక్ చదివిన నిరుద్యోగ యువత దాదాపుగా రాష్ట్రంలో 25 నుంచి 30 లక్షల వరకు ఉంటారని అన్నారు. నిరుద్యోగులకు ప్రైవేట్ రంగంలోనూ ఉద్యోగావకాశాలను





కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళా యువత కెరీర్ కు ఎంతో దోహదపడుతుందని అన్నారు. 80కి పైగా వివిధ కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొని నైపుణ్యాలను బట్టి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. జాబ్ మేళా ద్వారా ఉద్యోగ అవకాశాలను నిరుద్యోగ యువత అందిపుచ్చుకోవాలన్నారు. భవిష్యత్ అంతా డిజిటల్ యుగంగా మారబోతోందని తెలిపారు. ఈనేపథ్యంలో వివిధ రంగాల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా యువతలో సాంకేతిక నైపుణ్యం పెంపొందించాల్సిన అవసరం ఉందని అన్నారు. యువత ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకునేందుకు నైపుణ్యాలను పెంపొందించడానికి ప్రభుత్వం హైదరాబాద్లో స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసిందన్నారు. స్కిల్ యూనివర్సిటీ అనేది దేశంలో మరెక్కడా లేదని అన్నారు. సమీప భవిష్యత్‌లోనే అన్ని జిల్లాల్లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ని అందుబాటులోకి తీసుకువచ్చామని అన్నారు. రాష్ట్ర ప్రగతిలో యువత భాగస్వామ్యం కావాలన్నారు. ఒక్క ప్రభుత్వ ఉద్యోగానికి దాదాపు మూడు వేల మంది వరకు పోటీ పడుతున్నారని, మిగతావారు నిరాశ పడుతున్నారని అన్నారు. రాష్ట్ర యువత భవిష్యత్తు పట్ల పరిశ్రమలను తీసుకువచ్చి తద్వారా లక్షలాదిమందికి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలను కల్పించాలనే సంకల్పంతో ఈరోజు మెగా జాబ్ మేళాను ఏర్పాటు చేసినట్లు, ఈ జాబ్ మేళా నిరంతరంగా కొనసాగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. భవిష్యత్తులోనూ ప్రతి ఆరు నెలలకొకసారి ఈ రకమైన జాబ్ మేళాలు భూపాలపల్లిలో నిర్వహిస్తామని, వేలాది మందికి ఉద్యోగావకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. ఎంపికైన నిరుద్యోగులకు శిక్షణ ఇవ్వడం, శిక్షణ పొందిన ప్రతి ఒక్కరికీ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా కృషి చేస్తామన్నారు. నిరుద్యోగ యువత ఆయా గ్రామాలలో ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మెగా జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థులకు ఆఫర్ లెటర్లను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, టాస్క్ సీఈవో శ్రీకాంత్ సిన్హా, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే చేతుల మీదుగా అందజేశారు.


# కష్టాలల్లో ఉన్న ప్రతి కార్యకర్తను ఆదుకుంటాం

**- రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్ యాదవ్**



ఏటూరునాగారం నిజం న్యూస్ ఏప్రిల్ 27 : కాంగ్రెస్ పార్టీ విజయం కోసం తనతో కలిసి పనిచేసిన ప్రతి కార్యకర్తలను కంటికి రెంప్పలా కాపాడుకుంటానని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం రాష్ట్ర మంత్రి ధనసరి సీతక్క, జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనలతో రోడ్డు ప్రమాదంలో గాయపడిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గంట ఠాగూర్ను శ్రీనివాస్ పార్టీ నాయకులతో కలిసి పరామర్శించారు. మండలంలోని చన్నబోయినపల్లి గ్రామానికి చెందిన కమిటీ యువ అధ్యక్షుడు ఠాగూర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా, ఆయనను పరామర్శించి రూ.7వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. కష్టాలల్లో ఉన్న పార్టీలోని ప్రతి కార్యకర్తను ఆదుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు ప్రసాద్, సర్దార్, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ రియాజ్, తిప్పనపల్లి రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి వాసం రాంబాబు, మండల యూత్ కోశాధికారి పొలం వెంకటేష్, నేతాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఏటూర్ నాగారంలో ఇసుక తవ్వకాల్లో నిబంధనలేవి



ఏటూర్ నాగారం నిజం న్యూస్ ఏప్రిల్ 27.ఏటూరు నాగారం జంపన్న వాగులో ఇసుకతవకాలు మొదలయ్యాయి. నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. గతేడాది ఇసుక తవ్వకాల కారణంగా వందల ఎకరాల్లో పంటల కోతకు గురయ్యాయని వాపోయారు. గోదావరి కరకట్టు సైతం తెగిపోయే ప్రమాదం ఉందని భయం ఉందానాకు గురవుతున్నారు. నీటి ప్రవాహం ఉన్న చోట ఇసుక తీయకూడదని నిబంధనలు ఉన్నప్పటికీ కాంట్రాక్టర్లు పట్టించుకోవడంలేదని తెలిపారు.

# భూ భారతి చట్టంతో రైతులకు విస్తృత ప్రయోజనాలు.

**- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్27, ( నిజం న్యూస్)రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి' (ఆర్.ఓ.ఆర్) చట్టంతో రైతులకు విస్తృత ప్రయోజనాలుకలుగుతాయని,భూవివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్. ఆదివారం సీరోలు మండలకేంద్రం లోని కాంపెల్లి రైతు వైదికలో ఏర్పాటుచేసిన సదస్సులో తెలంగాణ గీతం ఆలపించి, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ప్రదర్శించి, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, భూభారతి నూతన చట్టంలోని అంశాలు చదివి రైతులకు అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ భూభారతి చట్టంపై, అందులో పొందుపర్చిన అంశాల గురించి కలెక్టర్ రైతులకు అవగాహన కల్పించారు. ఎలాంటి వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం అనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని వివరించారు. భూమి హక్కుల భద్రత, భూ సమస్యల సత్వర పరిష్కారం, రైతుల మేలు కోసం చారిత్రక మార్పు దిశగా ఈ నూతన ఆర్ఓఆర్ చట్టం ఉపకరిస్తుందని, రైతుల భూములకు భరోసా కల్పిస్తుందని సూచించారు. భూ సమస్యలు కలిగిన రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. ఇతర ఏవైనా అంశాలు, సమస్యలను కూడా పరిశీలించి ఈ చట్టంలో చేర్చడం జరుగుతుందని తెలిపారు. నిర్ణీత కాల వ్యవధిలోపు వాటిని పరిష్కరిస్తారని అన్నారు. తమకు న్యాయం జరగలేదని భావిస్తే రైతులు ఆర్డీఓకు, అనంతరం కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని, ల్యాండ్ ట్రిబ్యునల్ లో కూడా అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. ఈ చట్టం ప్రవేశపెట్టిన ఏడాది కాలం లోపు భూ సంబంధిత సమస్యలపై అర్జీలు పెట్టుకునే అవకాశం కల్పించారని వివరించారు. ఆన్లైన్లో భూ భారతి పోర్టల్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. భూ సమస్యల పరిష్కారానికి రెండంచెల వ్యవస్థ ఉంటుందని, ఈ చట్టం ద్వారా




రైతులకు వారి భూముల వివరాలతో కూడిన భూధార్ కార్డులను కేటాయిస్తారని తెలిపారు. భూ సమస్యలు తెలుసుకుని సులభతరంగా పరిష్కరించేందుకు భూభారతి చట్టంఎంతోఉపయోగపడుతుందని అన్నారు. వ్యవసాయ భూములతో పాటు వ్యవసాయేతర, మిగతా అన్ని రకాల భూముల రికార్డులు రెవెన్యూ కార్యాలయంలో నమోదు అయి ఉంటాయని అన్నారు. ఇదివరకటి ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని, ఇప్పుడు రికార్డుల నిర్వహణ ఉంటుందని, గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పిల్ వ్యవస్థ లేదని సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని, ఇప్పుడు ఆర్డీఓ, కలెక్టర్, సీసీఎల్ఏ స్థాయిలలో అప్పీల్ వ్యవస్థ ఉందని, ప్రతి అంశం భూభారతి పోర్టల్ లో ఉంటుందని, ఎవరైనా వారి భూములకు సంబంధించిన వివరాలనువరిశీలించుకోవచ్చని తెలిపారు.ఈ సందర్భంగా భూభారతి చట్టంలోని కీలక అంశాలైన భూ రికార్డులలో తప్పుల సవరణ, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్, ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూమికి మ్యుటేషన్, సాదా బైనామాల క్రమబద్ధీకరణ, పట్టాదారు పాసు పుస్తకాలు, అప్పీల్ వ్యవస్థ, రివిజన్ అధికారాలు, గ్రామ రెవెన్యూ రికార్డులు, రికార్డుల నకలు పొందడం ఎలా అనే అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని అన్నారు.ఈ సదస్సులో నూతన చట్టంపై సంస్కృతిక సారధి సభ్యులు పాడిన పాటలు రైతులను ఆకట్టుకున్నాయి,ఈ రెవెన్యూ సదస్సులో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, ఏడి సర్వే ల్యాండ్ ఏ.నరసింహమూర్తి, స్థానిక తహసిల్దార్ శ్రీనివాస నారాయణమూర్తి,ఎంపిడిఓ ఎండి గౌస్, వ్యవసాయ శాఖ అధికారులు ఛాయ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న ఫోన్ కనిపెట్టి భాధితునికి అందజేసిన పసర ఎస్సై ఏ.కమలాకర్



గోవిందరావుపేట ప్రతినిధి ఏప్రిల్ 27 (నిజం చెపుతాం) ములుగు జిల్లా పసర పోలీసు స్టేషన్ యందు ఎస్సై కమలాకర్ 6 నెలల కిందట పోయిన ఆపిల్ ఐఫోన్ ను ఆధునిక సాంకేతికత ద్వారా తిరిగి భాదితునికి అందజేయటం జరిగింది. వరంగల్ కు చెందిన సునిల్ అను వ్యక్తి 6 నెలల కిందట వరంగల్ నుండి మేడారం వెళ్తుండగా పస్రా సమీపంలో పడిపోయింది. వెంటనే పస్ర పోలీసు స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా పసరా ఎస్సై స్పందించి వెంటనే సియర్ ఆప్ ఆపరేటర్ కానిస్టేబుల్ రతన్ సింగ్ తో వివరాలను సేకరించి సిఆర్ వెబ్సైట్ లో పొందుపరిచి దాని యొక్క లోకేషన్ ఆధారంగా కనిపెట్టి భాధితుని కి ఆందజేయటం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరైనాజై ఫోన్ పోగొట్టుకుంటె కనుక పోలీసు స్టేషన్ సంప్రదిస్తే పోయిన ఫోన్ సి ఆర్ యాప్ ద్వారా కనిపెట్టవచ్చు అని తెలియజేయటం జరిగింది. బాధితుడు హర్షం వ్యక్తంచేసి కృతజ్ఞతలు తెలపటం జరిగింది

# తెలంగాణ పెయింటర్స్ యూనియన్ తొర్రూరు మండలకమిటీ ( సీఐటీయూ అనుబంధం )

- తెలంగాణ పెయింటర్స్ యూనియన్ తొర్రూరు మండలకమిటీ ( సీఐటీయూ అనుబంధం )తొర్రూరు ఏప్రిల్ 27(నిజం చెప్పుతాం)తెలంగాణ పెయింటర్స్ యూనియన్ తొర్రూరు మండలకమిటీ ( సీఐటీయూ అనుబంధం ).సీఐటీయూ జిల్లా నాయకులు బొల్లం అశోక్ ముఖ్యఅతిథిగా గౌరవ అధ్యక్షులు జమ్ముల శ్రీను ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా మంగళపల్లి మధుకుమార్, కార్యదర్శి గా పందుల మహేష్, కోశాధికారీగా మంగళపల్లి నాగరాజు, ఉపాధ్యక్షులు దాసరి సైదులు, అనపురం మహేష్,సహాయ కార్యదర్శులు వల్లల అశోక్, ఎల్పుగొండ శ్రీను,సలహాదారులుగా మహంకాళి చంద్రయ్య, గడ్డం శివ, బేతమళ్ళ కృష్ణ ఎన్నికైన్నారు. ఈ సందర్బంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ మమీద నమ్మకం ఉంచి మమ్మల్ని ఎన్నుకున్నందుకు సభ్యులందరికి ధన్యవాదములు, మన పెయింటర్స్ యొక్క సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అశోక్, మురళి, విజయ్, శ్రీకాంత్, అనిల్, మురళి, కిరణ్, మల్లేష్, మురళి కృష్ణ, అఖిల్, అంజి తదితరులు పాల్గొన్నారు.మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం కేంద్రంలో సీఐటీయూ జిల్లా







నాయకులు బొల్లం అశోక్ ముఖ్యఅతిథిగా గౌరవ అధ్యక్షులు జమ్ముల శ్రీను ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా మంగళపల్లి మధుకుమార్, కార్యదర్శి గా పందుల మహేష్, కోశాధికారీగా మంగళపల్లి నాగరాజు, ఉపాధ్యక్షులు దాసరి సైదులు, అనపురం మహేష్,సహాయ కార్యదర్శులు వల్లల అశోక్, ఎల్పుగొండ శ్రీను,సలహాదారులుగా మహంకాళి చంద్రయ్య, గడ్డం శివ, బేతమళ్ళ కృష్ణ ఎన్నికైన్నారు. ఈ సందర్బంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ మమీద నమ్మకం ఉంచి మమ్మల్ని ఎన్నుకున్నందుకు సభ్యులందరికి ధన్యవాదములు, మన పెయింటర్స్ యొక్క సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అశోక్, మురళి, విజయ్, శ్రీకాంత్, అనిల్, మురళి, కిరణ్, మల్లేష్, మురళి కృష్ణ, అఖిల్, అంజి తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# శ్రీ అమృత వైద్య సేవలు శ్రీ అహోబిలంలో ...




కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు), ఏప్రిల్ 27: - కాకినాడలోని ప్రముఖ ఆసుపత్రిగా పేరుగాంచిన శ్రీ అమృత ఆసుపత్రి వైద్య సేవలను ఇక నుండి కాకినాడ జన్మభూమి పార్క్ దగ్గరలో ఉన్న శ్రీ అహోబిలం ఆసుపత్రిలో అందిస్తున్నట్లు అమృత ఆసుపత్రి అధినేత డాక్టర్ చిట్ల కిరణ్ తెలిపారు. ఆదివారం ఈ సేవలకు సబంధించి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ మాట్లాడుతూ 24 గంటలు వైద్య సేవలు అందిస్తున్నామని జనరల్, మెడికల్, క్రిటికల్ వంటి శస్త్ర చికిత్సలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎప్పటిలాగే తమను ఆదరించాలని కిరణ్ కోరారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, ఎమ్మెల్యేలు వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు), పంతం వెంకటేశ్వరావు (నానాజీ), మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, కుడా చైర్మన్ తుమ్మల బాబు, సూపర్ బజార్ చైర్మన్ ప్రెసింగి ఆదినారాయణ, నల్లమిల్లి శేషారెడ్డి, వివిధ పార్టీలకు చెందిన నాయకులు రాగిరెడ్డి చంద్రకళా దీప్తి, దుగ్గన బాబ్జి, నందమూరి వినోద్, నల్లం శ్రీనివాస్, పోతుల విశ్వం, పాఠంశెట్టి సూర్యచంద్ర, టైటాన్ నగేష్ రాజారపు మహేష్, కదలి ఈశ్వరి, వైడి రామారావు, పిల్లి సత్యనారాయణమూర్తి, వైద్యులు ఏ శ్రీమన్నారాయణ, ఏ ఆదిత్య సత్య ప్రసన్న, కామేశ్వరరావు, బాలకృష్ణ రావుల శ్రీరామ్, బొండా సూర్రావు, ఆనంద్, ఎన్ఎస్ మూర్తి, విక్రమ్ కుమార్, రమాదేవి, కొండమూరి సత్యనారాయణ తదితరులు హాజరయ్యారు

# ఖాతాదారుల సేవలో కాకినాడ టౌన్ బ్యాంక్

**- ఈ ఏడాది మార్చి 31కి 15.53 కోట్ల నికర లాభం**

**- టౌన్ బ్యాంక్ చైర్మన్ రవీంద్ర వెల్లడి....**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు), ఏప్రిల్ 27:- ఖాతాదారులకు మరిన్ని సేవలను ది కాకినాడ కోఆపరేటివ్ టౌన్ బ్యాంకు లిమిటెడ్ అందిస్తోందని ఈ ఏడాది మార్చి 31వ తేదీ నాటికి 15.53 కోట్ల రూపాయలు నికర లాభం ఆర్జించిందని టౌన్ బ్యాంక్ చైర్మన్ చిట్టూరి రవీంద్ర తెలిపారు. రాష్ట్రంలో ఉన్న కోఆపరేటివ్ బ్యాంకుల్లో 46 బ్రాంచీలతో రెండవ స్థానంలో ఉందని ఖాతాదారులకు చెప్పారు. ఆదివారం టౌన్ బ్యాంక్ ఖాతాదారులతో సమావేశం కాకినాడలోని సుబ్బయ్య గ్రాండ్ హెూటల్లో జరిగింది. బ్యాంక్ సంబంధించి ఆర్థిక వివరాలను ఖాతాదారులకు రవీంద్ర వెల్లడించారు. ఈ ఏడాది మార్చి 31కి 1110.40 కోట్ల డిపాజిట్లు, 750.16 కోట్లు రుణాలు ఉన్నట్లు చెప్పారు. ఖాతాదారులకు మేలైన సేవలు అందించి వారి మన్ననలను పొందుతున్నట్లు తెలిపారు. ఇంకా బ్యాంకు పురోగతిపై ఆయన వివరించారు. టౌన్ బ్యాంకులో ఫోన్ పే, గూగుల్ పే, మొబైల్ బ్యాంకింగ్, ఎస్ఎంఎస్ సౌకర్యాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రస్తుతం బ్యాంకు ఎనిమిది ఏటీఎంలు ఏర్పాటు చేయగా ఆరు సొంత భవనాలు కలిగి ఉన్నాయన్నారు. నిర్వహణ లేని ఖాతాల సొమ్మును గత ఏడాది మార్చి 31వ తేదీ నాటికి 2. 54 కోట్ల రూపాయలను రిజర్వ్ బ్యాంకు ఖాతాకు పంపించినట్లు చెప్పారు. ఒకవేళ ఎవరైనా ఖాతాదారులు తమ ఖాతా సొమ్మును వాపస్ చేయమని కోరితే వారి గుర్తింపును పరిశీలించి నిర్ణీత దరఖాస్తు ఆధారంగా ముందస్తుగా బ్యాంకు చెల్లింపులు చేసి ఆ మొత్తానికి తగిన ఆధారాలతో రిజర్వ్ బ్యాంక్ నుండి క్లైమ్ చేసుకోవాలని తెలిపారు. నిర్వహణలో లేని ఖాతాలను పునరుద్ధరించేందుకు కృషి చేస్తామని తెలిపారు చెప్పారు. బ్యాంకు నుండి ఏడాదికి పౌరులకు 50 వేలు, సీనియర్ సిటిజనులలో లక్ష రూపాయలు వడ్డీ తీసుకునే వారికి పన్ను మినహాయించాలని ఉన్నా వీరు 15జి లేదా 15హెచ్ ఫారాలను అందించి పొందాలన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం గత బడ్జెట్లో ఈ మినహాయింపు పొందేందుకు వ్యక్తులు ఫోన్ నెంబర్లతో పాటు ఆధార్ కార్డు అనుసంధానం తప్పనిసరని నిబంధనను విధించిందని అందువల్ల ఫోన్ నెంబర్, ఆధార్ అనుసంధానం బ్యాంకు ఖాతాకు చేసుకోవాలని సూచించారు. ఖాతాదారులకు సుమారు 45 ఏళ్ల నుండి టౌన్ బ్యాంక్




రకరకాల సేవలందిస్తూ వారి మన్ననలను పొందుతుందని చైర్మన్ రవీంద్ర చెప్పారు. సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని మీకు వచ్చిన ఓటీపీ మీ కార్డు పిన్ నెంబర్ గాని బ్యాంక్ నుండి ఎవరు ఫోన్ చేసి అడిగినా ఆ నెంబర్లు చెప్పవద్దని సూచించారు. అనంతరం ఖాతాదారులు అడిగిన ప్రశ్నలకు, సందేహాలను రవీంద్ర నివృత్తి చేశారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు సత్తి రామారెడ్డి, రిమ్మలపూడి ధర్మేంద్ర, కంటిపూడి సత్యనారాయణ, సీఈవో సి సుగుణ రావు తదితరులు పాల్గొన్నారు

# నీట్ పరీక్షలకు పటిష్ట భద్రత ఏర్పాటు...

కాకినాడ, ఏప్రిల్ 27 (నిజం ప్రతినిధి):మెడికల్ కాలేజీల లో ప్రవేశానికి మే 4 వ తేదీన నీట్ పరీక్ష నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారుల ను ఆదేశించిన జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట్రావు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో మే 4 వ తేదీన నిర్వహించ నున్న నేషనల్ ఎలిజిబులిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్ట్ (నీట్) నిర్వహణకు చేపట్టవలసిన ఏర్పాట్లపై జిల్లా రెవెన్యూ అధికారి వెంకట్రావు సంబంధిత అధికారులు చేపట్టవలసిన అంశాలపై ఉత్తర్వులను జారీ చేశారు. ఈ ఉత్తర్వులలో డిఆర్ఓ వెంకటరావు మే 4వతేదీ మద్యాహ్నం 2 నుండి 5 గంటల వరకూ నీట్ పరీక్ష జిల్లా కేంద్రం కాకినాడలో 10 పరీక్ష కేంద్రాలలో ఓఎంఆర్ విధానంలో జరుగుతుందన్నారు. ఈ పరీక్షకు జిల్లాలో 2880 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. ఎంపిక చేసిన 10 సెంటర్లలో పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని ఆయన కోరారు. అన్ని కేంద్రాలకు కాంపౌండ్ వాల్ తప్పని సరిగా ఉ ండాని, కేంద్రాలన్నిటిలో సిసి కెమేరాలతో నిశిత పర్యవేక్షణ ఏర్పాటు చేయాలని సూచించారు. వేసవి ఉష్ణోగ్రతల దృష్ట్యా పరీక్ష కేంద్రాలన్నిటిలో త్రాగునీరు అందుబాటులో ఉంచాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆయన ఆదేశించారు. పరీక్ష జరిగే సమయంలో విద్యుత్ సరఫరా



అంతరాయాలు లేకుండా చూడాలని ట్రాన్స్ కో అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను కోరారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 ఆఫ్ బి ఎన్ ఎస్ ఎస్( 144 అండర్ సెక్షన్ సి ఆర్ పి సి) అమలు చేయాలని కాకినాడ రెవెన్యూ డివిజనల్ అధికారిని ఆదేశించారు. పరీక్షలు జరిగే రోజున పరీక్ష కేంద్రాలకు స్పెషల్ బస్సులను నడపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణకు రిగ్యులర్ ఉద్యోగులను మాత్రమే ఇన్విజిలేటర్లుగా నియమించాలని, సైన్స్ బోధనా నేపధ్యం కలిగిన వారేవరినీ నియమించకూడదని తెలిపారు. చీఫ్ సూపరింటెండెంట్లు, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో నీట్ పరీక్షను సజావుగా నిర్వహించాలని డిఆర్ఓ ఆ ఉత్తరంలో కోరారు.

# అక్రమ వలస దారులను పంపించేయాలి

**- బిజెపి మీడియా కన్వీనర్ ఘంటా**



మచిలీపట్నం,ఏప్రిల్27,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.భారత దేశంలో ఉన్న పాకిస్థాన్,బంగ్లాదేశ్ లకు చెందిన అక్రమ వలస దారులను తిరిగి వారిదేశాలకు పంపించేయాలని భారతీయ జనతా పార్టీ కృష్ణా జిల్లా మీడియా కన్వీనర్ ఘంటా సతీష్ కుమార్ డిమాండ్ చేసారు.కాశ్మీర్ లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి అత్యంత పాశవిక మైనదని విమర్శించారు.ఇప్పుడిప్పుడే జమ్మూ, కాశ్మీర్ అభివృద్ధి పథంలోకి వ,ఇటువంటి సమయంలో ఉగ్రదాడి జరగటం దురదృష్ట కరణమని తెలిపారు. ఇంక పాకిస్థాన్ ను భారత దేశం ఊపేక్షించ కూడదని ,రాబోయే కాలంలో చాలా కఠిన మైన చర్యలు తీసుకోవాలని అన్నారు.అందులో భాగంగా దేశంలో ఉన్న పాకిస్థాన్, బంగ్లాదేశ్ లకు చెందిన అక్రమ వలస దారులను గుర్తించి వారిని ఆయా దేశాలకు పంపించాలని డిమాండ్ చేశారు.పాకిస్థాన్ పౌరులను వెతుకుతుంటే అక్రమంగా వున్న బంగ్లాదేశ్ పౌరులు బయట పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేసారు.గుజరాత్ రాష్ట్రంలో నే వందల మంది బంగ్లా అక్రమ వలస దారులు బయట పడ్డారని,అదే దేశవ్యాప్తంగా ఎంత మంది వుంటారో అని చెప్పారు.వైద్యం నిమిత్తం మనదేశానికి పాకిస్థాన్ దేశం నుండి వస్తున్నారని ఇకనుండి ఈ విధానానికి స్వస్తి పలకాలని కేంద్రాన్ని కోరారు.మనదేశం ప్రాణాలు పోస్తుంటే,పాకిస్థాన్ మనదేశ ప్రజల ప్రాణాలను హరించేస్తోందని ఆరోపించారు.అక్రమ వలస దారుల విషయంలో కేంద్రం కఠిన చట్టాలు తీసుకు రావల్సిన అవసరం ఉందని అన్నారు.ముఖ్యంగా బెంగాల్,కేరళ,ఒరిస్సా,తెలంగాణా రాష్ట్రాలలో పాకిస్థాన్, బంగ్లాదేశ్ అక్రమ వలస దారులు ఎక్కువ సంఖ్యలో వుండే అవకాశం వుందనీ,వీరిని గుర్తించి పంపించాలని కోరారు.

# వేట నిషేధ భృతి రూ.20 వేలకు పెంపు హర్షణీయం

**- మంత్రి వాసంశెట్టి సుభాష్**

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం,) చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో....ఏప్రిల్ 27 .. నిజం చెపుతాం న్యూస్...కూటమి ప్రభుత్వం గంగపుత్రులకు ఇచ్చిన ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు ఇచ్చే భృతి రూ.10 వేల నుండి 20 వేలకు పెంచుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయం ముదావహమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. ఈ సంవత్సరం ఏప్రిల్ 15 నుండి జూన్ 14 వరకు అంటే 61 రోజులపాటు ఉండే చేపల వేట నిషేధ కాలంలో మత్స్యకారులు వేటకు వెళ్ళకుండా ఇంటికే పరిమితం కావలసి ఉంటుందని, ఆ సమయంలో మత్స్యకారుల జీవనం కోసం, వారి కుటుంబాలకు ఇచ్చే భృతిని రెట్టింపు చేస్తామని గత ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడిన కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని 1,29,178 మంది మత్స్యకార కుటుంబాలకు లబ్ది చేకూరుస్తుందని అన్నారు. అంతేకాకుండా, మత్యాకారులకు నేరుగా వారి ఖాతాల్లో రూ. 20 వేలు చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం రూ.259 కోట్లు జమచేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీకాకుళం జిల్లలో చేపట్టడం సంతోషంగా ఉందని అన్నారు. అలాగే 2014-19 మధ్య కాలంలో మత్స్యకారులకు వలలు, పడవలు, ఐస్ బాక్సులు రాయితీలపై ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు.చేపల వేట సమయంలో మత్స్యకారులు మరణిస్తే రూ.10 లక్షల రూపాయల పరిహారం చెల్లిస్తున్నామని, వేటకు వెళ్ళే మర పడవలకు 3 వేల లీటర్లు,( మోటార్ బోట్లకు 300 లీటర్ల చొప్పున ) లీటర్ కు 9 రూపాయల చొప్పున డీజల్ రాయితీ ఇస్తున్నారని అన్నారు. మత్స్యకారులు ఎక్కువగా ఉన్న మన రాష్ట్రంలో ఇలాంటి ప్రభుత్వ చర్యల వలన వారు ఆర్థికంగా నిలదొక్కుకుంటారని మంత్రి సుభాష్ అన్నారు. మన రాష్ట్రంలో 555 మత్స్య గ్రామాలు ఉన్నాయని, మత్స్య ఉ త్పత్తుల ద్వారా 16.50 లక్షల మంది ఉపాధి పొందుతున్నారు అన్నారు. దేశంలో ఉత్పత్తి అయ్యే మత్స్య సంపదలో 29 శాతం



ఉండగా, 32 శాతం ఉత్పత్తులు ఎగుమతులు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం కంటే మిన్నగా మత్స్యకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందనటం లో ఎలాంటి సందేహం లేదని మంత్రి సుభాష్ వెల్లడించారు.

# కంచి విశ్వవిద్యాలయంలో 20 మందికి ప్రవేశాలు



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఏప్రిల్ 27:- తమిళనాడులో ఉన్న శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి విశ్వ మహా విద్యాలయాలో కాకినాడ చుట్టుపక్కల నుండి సుమారు 20 మంది ప్రవేశం పొందినట్లుగా విద్యాలయ ప్రొఫెసర్ వెంకటరమణ తెలిపారు స్థానిక ప్రతాప్ నగర్ చల్లా వారి కళ్యాణ మండపంలో వేద స్మార్త పండితులు ఆకేళ్ళ మురళీకృష్ణ, చల్ల నిరంజన్ శ్రీనివాసు ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం జిల్లా నుండి ఈ ప్రవేశాలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సుమారు 100 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరుకాగా, 20 మంది గ్రాడ్యుయేటు, పోస్ట్ గ్రాడ్యుయేటు కోర్సులు స్వీకరించారు. బీటెక్, ఎంటెక్, బిఎస్సి వంటి కోర్సులలో కంచి విశ్వవిద్యాలయంలో చేరుటకు విద్యార్థిని విద్యార్థులు ఆసక్తి చూపారు .

# బాక్సింగ్ క్రీడాకారిణి నస్రీన్ కు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ చేయూత...

**- రూ.1,28,000 ఆర్థిక సహాయం అందజేత**

**- అన్ని విధాల అండగా ఉంటానని హామీ**

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి నిజం బ్యూరో( రామరాజు) ఏప్రియల్ 27:-తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం కు చెందిన జాతీయ బాక్సింగ్ క్రీడాకారిణి షేక్ నస్రీన్ కు కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ చేయూతనందించారు. చిన్నతనం నుండి బాక్సింగ్ క్రీడపై మక్కువ పెంచుకున్న నస్రీన్ కుటుంబ సభ్యులు, దాతల ప్రోత్సాహంతో ఇప్పటికే రాష్ట్ర, జాతీయ స్థాయిలో అనేక పతకాలు సాధించి ఔరా అనిపించింది. తన అసమాన ప్రతిభతో నస్రీన్ 2019లో ఉత్తమ బాక్సర్ గా అవార్డు అందుకుంది. 2028 లో అమెరికా లో లాస్ ఏంజెల్స్ లో నిర్వహించనున్న ఒలంపిక్స్ లో పాల్గొని దేశానికి పతకం అందించడమే లక్ష్యంగా సాగుతున్న నస్రీన్ కు ఆర్థిక కష్టాలు చుట్టుముట్టాయి, రాజమండ్రిలో ఒక ప్రైవేట్ కంపెనీలో గుమస్తాగా పనిచేస్తున్న తండ్రి షేక్ మస్తాన్ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రం. రాబోయే రోజుల్లో జాతీయ, అంతర్జాతీయ బాక్సింగ్ పోటీల్లో పాల్గొనడంతో పాటు, ఒలంపిక్స్ క్రీడలకు సన్నద్ధం అవ్వాలంటే భారీగా ఖర్చుతో కూడుకున్న వ్యవహారం కావడంతో దాతల ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తుంది, ఇందులో భాగంగా నస్రీన్ తన సోదరుడితో కలిసి శనివారం కాకినాడ క్యాంప్ కార్యాలయంలో కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ను కలిసి




తన పరిస్థితిని వివరించడంతో పాటు బాక్సింగ్ లో తాను సాధించిన పతకాలు, అవార్డులు, భవిష్యత్ ప్రణాళికలు వివరించి ఆర్థికంగా చేయూతనందించాలని వేడుకుంది, నస్రీన్ అసమాన ప్రతిభ, ఆర్థిక పరిస్థితి చూసి చలించిపోయిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ అప్పటికప్పుడు రూ. 1,28,000 నగదును నస్రీన్ కు అందించడం తో పాటు,



భవిష్యత్తులో అన్ని విధాల అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. దీనిపై ఆనందం వ్యక్తం చేసిన షేక్ నస్రీన్ మాట్లాడుతూ ఇప్పటివరకు సహాయం కోసం ఎంతోమంది రాజకీయ నాయకులు,దాతలను సంప్రదించానని అయితే ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ లా ఆదరించిన వ్యక్తిని ఇప్పటి వరకు చూడలేదన్నారు. సహాయం కావాలని తలుపు తట్టిన మొదటి రోజునే ఒక సోదరుడిలా ఆప్యాయంగా మాట్లాడి ఆర్థిక సహాయం అందించడంతో పాటు భవిష్యత్తులో అండగా ఉంటానని హామీ ఇవ్వడం జీవితాంతం మర్చిపోలేనన్నారు. ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ఇచ్చిన తోడ్పాటు,సహకారంతో ఈ ఏడాది మే నుండి డిసెంబర్ వరకు ఢిల్లీలో జరిగే శిక్షణా తరగతులకు హాజరవుతున్నాని, అందరి ఆశీస్సులతో వచ్చే ఒలంపిక్స్ లో కచ్చితంగా పతకం సాధిస్తానని షేక్ నస్రీన్ తెలిపారు.

# కూటమి ప్రభుత్వం రాకతో మత్స్యకారుల దశ మారింది

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఏప్రిల్ 27 :- ఎన్నికల్లో మత్స్యకారులకు ఇచ్చిన హామీ మేరకు వేట నిషేధ సమయంలో రూ. 20,000 ఆర్థిక సాయం అందించి రాష్ట్రవ్యాప్తంగా 1,29,178 మత్స్యకార కుటుంబాలకు రూ.259 కోట్ల లబ్ధి చేకూరేలా మత్స్యకారుల సేవలో పథకాన్ని కూటమి ప్రభుత్వం ప్రారంభించడంతో మత్స్యకారుల దశ మారిందని శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో మత్స్యకారుల సేవా పథకాన్ని ప్రారంభించడంతో బోటు ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మరియు పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు వనమాడి కొండబాబు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వేట నిషేధ సమయంలో ఆర్థికసాయం రెట్టింపు చేసి కూటమి ప్రభుత్వం నిధులు విడుదల చేయడం జరిగిందని, దీని వల్ల రాష్ట్రవ్యాప్తంగా 1,29,178 మత్స్యకార కుటుంబాలకు రూ. 259 కోట్ల లబ్ధి చేకూరిందని, ఎల్లప్పుడు మత్స్యకార వర్గాల ప్రజలు టీడీపీకి అండగా నిలబడ్డాయిని, వెనుకబడిన వర్గాల సంక్షేమం తెలుగుదేశం పార్టీ ధ్యేయమని, సముద్రంలో వేట నిషేధ సమయంలో మత్స్యకారులు ఇబ్బందులు పడకుండా ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించి, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వేట విరామ సమయంలో మత్స్యకారులకు ఆర్థిక సాయాన్ని రూ.10,000 నుంచి రూ.20,000 కు పెంచి అందించడం జరిగిందని, గత పాలకులు మత్స్యకారులను నమ్మించి మోసం




చేశారని, ఫిష్ ఆంధ్ర పేరుతో మత్స్యకారుల సొమ్ములను దోచుకున్నారని, 2014లో తొలిసారిగా తెలుగుదేశం ప్రభుత్వమే వేట నిషేధ సమయంలో మత్స్యకార కుటుంబాలకు మత్స్యకార భృతిని ప్రవేశపెట్టి ఆదుకోవడం జరిగిందని, తెలుగుదేశం పార్టీకి ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి వెన్నుముకగా నిలిచిన మత్స్యకారులను ఆదుకోవడం కూటమి ప్రభుత్వ బాధ్యతని కొండబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సంఘాని నాగేశ్వరరావు, అగ్నికులక్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పంతాడి రాజు, బలసాడి రంగారావు, చింతా పేర్రాజు, పినపోతు తాతారావు, మల్లాడి రాజు, చంద్రశేఖర్, కాటాడి రామకృష్ణ, తుమ్మల కొండలరావు, అరదాడి శివ, మూగు రాజు, చొడుపిల్లి సతీష్, అంగాడి దుర్గారావు, ఏరిపిల్లి రాము, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వాసికి జాతీయ అవార్డు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27 (నిజం చెపుతాం):- నిజామాబాద్ జిల్లా వాసికి జాతీయ స్థాయి అవార్డు లభించింది. జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ సభ్యుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోట రాజశేఖర్ రెడ్ క్రాస్ జాతీయ స్థాయి అవార్డుకు ఎంపికయ్యారు. వచ్చే నెల 13న రాష్ట్రపతి భవన్లో జరిగే సమావేశంలో ఆయన ఈ అవార్డును అందుకోనున్నారు. ఈ నేపథ్యంలో రాజశేఖరు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు, విద్యుత్ శాఖ ఉద్యోగులు అభినందించారు.

# మన్ కీ బాత్ వీక్షించిన అర్బన్ ఎమ్మెల్యే



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27 (నిజం చెపుతాం):- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని అర్బన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యక్రమంలో ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, బీజేపీ నాయకులతో కలిసి వీక్షించారు. ప్రధాని మోదీ చెప్పిన సందేశాన్ని ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో బుస్సాపూర్ శంకర్,అర్బన్ బీజేవైయం అసెంబ్లీ కన్వీనర్ చిరంజీవి,నాగరాజు,సాయి వర్ధన్ మరియు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధన్యం పరిశీలించిన ఎమ్మెల్యే

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27 (నిజం చెపుతాం):- నిజామాబాద్ నగరంలో శనివారం రాత్రి కురిసిన వర్షం కారణంగా కొనుగోలు కేంద్రాలలో తడిసిన పంటను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ ఫాల్ సూర్యనారాయణ, శ్రద్ధనంద్ గంజ్ లోని వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ప్రతి గింజ కొంటామని గొప్పలు పలికిన రాష్ట్ర ప్రభుత్వం వడ్ల కొనుగోళ్లలో విఫలమైందని ఎమ్మెల్యే అన్నారు. ఏఎంసీ గంజ్ ఇన్ ఛార్జ్ శకుంతల, బీజేపీ జిల్లా నాయకులు, కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రజతోత్సవ సభకు బయలుదేరిన గొల్లపల్లి గ్రామ టిఆర్ఎస్ నాయకులు..

**- మాజీ సర్పంచ్ బంకల సునీల్ కుమార్**

ఏదుల మండలం రిపోర్టర్ 27 (నిజం చెపుతాం)టిఆర్ఎస్ పార్టీ ప్రతిష్ఠత్మకంగా చెప్పటిన "టిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ" మహా సభకు వేలదిగా తరలిరావాలని టిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు నేడు గొల్లపల్లి గ్రామంలో టిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున బయలుదేరడం జరిగింది. మాజీ సర్పంచ్ సునీల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఇంతవరకు పేదలకు ఎవరికి అందలేదు. రైతుబంధు కాని రైతు బీమా కాన్ని పింఛన్ కానీ ఏలాంటి హామీలు నెరవేర్చకుండా ఒంటెద్దు పోకడ పోతున్న కాంగ్రెస్ ప్రభుత్వనీ గద్దె దించి కెసిఆర్ ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి రావాలని నేడు పెద్ద ఎత్తున



కార్యకర్తలు వరంగల్ సభకు బయలుదేరడం జరిగింది.

# వరంగల్ సభకు బయలుదేరిన ఏదుల గ్రామ బిఆర్ఎస్ కార్యకర్తలు..

**- వరంగల్ సభకు బయలుదేరిన ఏదుల గ్రామ బిఆర్ఎస్ కార్యకర్తలు..**
**- ఏదుల గ్రామ బీఆర్ఎస్ కమిటీ**

ఏదుల మండలం రిపోర్టర్ 27 (నిజం చెపుతాం)ఏదుల మండలం నుంచి బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభలకు బయలుదేరడం జరిగింది. చలో వరంగల్ సభకు కదిలిన ఏదుల మండలం బిఆర్ఎస్ పార్టీ నాయకులు భారత రాష్ట్ర సమితి 25వ ఆవిర్భవ దినోత్సవము శుభాకాంక్షలు స్వరాష్ట్రం కోసం పుట్టిన జెండా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపిన జెండా. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో జెండా తెలంగాణ ప్రజలు ఆత్మగౌర జెండా మన తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ జెండా మన జెండా వరంగల్ 'రజతోత్సవ సభ కు వెళ్లిన బిఆర్ ఎస్ శ్రేణులు బి ఆర్ ఎస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం ఊరు ఊర రజత స్వాహా సందడి కాంగ్రెస్ వైఫల్యం లపై శ్రేణులకు దేశ నిర్దేశం చేయనున్న కెసిఆర్ మళ్లీ గులాబీ పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలు



కోరుకుంటున్నారు. జిల్లాదృశ్యం పురుడు పోసింది తెలంగాణ వెన్నంటుంటి నడిచింది రైతు నాగలి సాలు పోసింది అమరులు త్యాగం విత్తనమై మొలిసింది. అటుపోట్లు గెలుపోటములు రాజకీయం రాజ్యాంగం ద్వారా తెలంగాణను గెలిచింది 20 ఏండ్ల ప్రస్థానం తెలంగాణ ఆత్మగౌరవ చిన్నహం.

# ఎండలకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి లైఫ్ కేర్ హెల్త్ సెంటర్ కల్వకుర్తి డాక్టర్ విజయ్ కుమార్



ఉరుకొండ మండల్ ఏప్రిల్ 27 నిజం చెబుతాం వేసవికాలంలో ఎండలు మండిపోతున్నాయి రాబోయే రోజుల్లో ఇంకా ఎండలు ఎక్కువగా మండుతాయి ఎండాకాలంలో ఎక్కువగా ఇబ్బంది పెట్టే సమస్య వడదెబ్బ. అధిక ఉష్ణోగ్రతలు. ఉక్కు పోతా కారణంగా బయట పనికి వెళ్లే వాళ ్ళ ఇంట్లో ఉండే వృద్ధులు చిన్న పిల్లలు వడదెబ్బకు గురి అయ్యే అవకాశాలు అధికంగా ఉంటాయి వడదెబ్బకు గురైనప్పుడు సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే ప్రాణాలు కూలిపోయే ప్రమాదం ఉంది వడదెబ్బ గురించి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి లైఫ్ కేర్ హెల్త్ సెంటర్ కల్వకుర్తి డాక్టర్ విజయకుమార్ మడుగుల పలు సూచనలు చేశారు డయాబెటిస్ హైపర్ టెన్షన్ ఉన్నవారు శరీరాన్ని హైడ్రేటుగా ఉంచుకోవాలి ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి మధ్యాహ్నం పూట బయటికెళ్లాకపోవడం మంచిది ఉదయం 11గంటల నుంచి 3 గంటల వరకు బయట తిరగకపోవడం మంచిది ముదురు రంగు దుస్తులు కాకుండా తేలికపాటి లేత రంగు దుస్తులు ధరించాలి ఆల్కహాల్ శరీరంలోని నీటి శాతాన్ని తగ్గిస్తాయి ఎండాకాలంలో మద్యానికి దూరం ఉండడం మంచిది ఓ ఆర్ ఎస్ కొబ్బరి నీళ్లు ఉప్పు కలిపిన నిమ్మరసం లాంటివి ఎక్కువగా తీసుకోవాలి ఇది తీసుకోవడం వల్ల శరీరంలో లవణాలు తిరిగి భర్తీ చేస్తాయి వడదెబ్బ లక్షణాలు కనిపించగానే చికిత్స అందించాలి లేదంటే శరీరం పూర్తిగా నిర్జాలికరణం చెంది. బీపీ. పల్స్ పడిపోయి కొన్నిసార్లు ప్రాణాలు పోవచ్చు

# కాల భైరవ స్వామి ఆలయంలో అమావాస్య పూజలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ఏప్రిల్ 27 (నిజం చెపుతాం )ఉప్పల్ భగయత్ లో స్వయంభు గా వెలసిన కాలభైరవ స్వామి ఆలయంలో అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు హెూమాలు నిర్వహించడం జరిగింది, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు పాల్గొని భారత రాష్ట్ర సమితి 25వ ( సిల్వర్ జూబ్లీ ) రజితోత్సవ సభ విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు చేశారు,, భారీ బహిరంగ సభకు ఉప్పల్ ప్రజలు పెద్ద ఎత్తున స్వయంగా తరలి వస్తున్నారని వారికి స్వాగతం పలుకుతున్నట్లు తెలిపారు, తెలంగాణ రాష్ట్ర ప్రజలు మళ్లీ కెసిఆర్ పాలన కావాలని కోరుకుంటున్నారు అన్నారు, ఆలయ పూజారి కన్నయ్య పంతులు, రామకృష్ణ రావు కాలభైరవ స్వామికి ప్రత్యేక పూజలు చేసి దీవెనలు తీర్థప్రసాదాలు అందించారు, అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు, ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన ప్రత్యేక హెూమాలు ఏడు గంటలకు ప్రారంభమై 10 గంటలకు,, అలాగే తిరిగి పది గంటలకు ప్రారంభమై, 12 గంటలకు పూర్తయ్యాయ అన్నారు ఈ కార్యక్రమంలో సుమారు 30



జంటలు పాల్గొన్నట్టుగా ఆలయ కమిటీ తెలిపారు, అనంతరం విష్ణు డాక్యుమెంట్ రైటర్స్ పూజల ప్రభాకర్, హెచ్డి బేకరీ పూజల పవన్, పూజల రాఘవ, పూజల కుటుంబం ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో అత్యధికంగా భక్తులు పాల్గొన్నారు,

# పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 27 (నిజం చెపుతాం)రేవల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1986- 87వ సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు 39 సంవత్సరాలకు వారి గురువులతో కలిసి ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సుఖ జీవన్ రెడ్డి గార్డెన్స్ లో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి గురువులను సన్మానించారు ఇన్ని సంవత్సరాల తర్వాత మిత్రులందరికీ కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అప్పటి విద్యార్థులను ఇప్పుడు కలవడం ఆనందంగా ఉందని పూర్వపు విద్యార్థులు గురువులు ఎంతో సంతోషపడ్డారు ఈ కార్యక్రమంలో గురువులు వెంకట్ రెడ్డి జానకిరామిరెడ్డి విష్ణువర్ధన్ రావు నరసింహారెడ్డి




రాఘవరెడ్డి పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు

# చరిత్రలో నిలిచిపోయేలా బీఆర్ఎస్ రజతోత్సవ సభ

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 27 (నిజం చెపుతా%శీ%)స్వరాష్ట్రం కోసం పుట్టిన జెండా..పోరాడి సాధించిన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపిన జెండా..తెలంగాణ ఆత్మగౌరవ జెండా మన బి ఆర్ ఎస్ పార్టీ జెండా అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.ఓరుగల్లు బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ఉప్పల్ నుండి భారీగా తరలివెళ్లిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు.



# మేడే కార్యక్రమాలను విజయవంతం చేయండి

**- సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ పిలుపు:**



తంగళ్లపల్లి, ఏప్రిల్27, (నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో ప్రపంచ కార్మిక దినోత్సవం139 మేడే కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ మాట్లాడుతూ కార్మిక వర్గం, కష్టజీవులు పోరాడి హక్కులు సాధించిన రోజు "మేడే" అని అన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో తంగళ్ళపల్లి మండల వ్యాప్తంగా "మేడే" కార్యక్రమాలను ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని మే 1వ తేదీన ఉదయం 8 గంటలకు మండల కేంద్రంలోని సిఐటియు కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమంలో మండల వ్యాప్తంగా పని చేస్తున్న అన్ని రంగాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ నాయకులు కుడిక్యాల కనకయ్య, కోడం వేణు, అన్నల్దాస్ గంగాధర్, వార్పిన్ వర్కర్స్ యూనియన్ నాయకులు అవధూత హరిదాసు, వైపని వర్కర్స్ యూనియన్ నాయకులు బండారి అంబదాసు, కూచన శంకర్, స్వర్గం ప్రకాష్, జానీ, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలకు చిత్రకారుడి ప్రతిభ అమోఘం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్ ఏప్రిల్ 27 ( నిజం చెపుతాం )ఎల్బీనగర్ కొత్తపేటలోని ప్రసిద్ధ అష్టలక్ష్మి దేవాలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎల్బీనగర్ కు చెందిన ప్రముఖ సీనియర్ చిత్రకారుడు కార్టూనిస్టు నాగార్జున పు రాము తన చిత్రకళ ప్రతిభను తను గీసిన చిత్రంతో చూపారు గత పది సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం బ్రహ్మోత్సవాలకు తన వంతు కళా సేవ చేస్తున్నారు బ్రహ్మోత్సవాలకు తొలి పూజ అందుకునే గరుడ వాహన పూజ కు గరుడ దేవుడు చిత్రాన్ని తన చిత్రకళ ద్వారా చిత్రిస్తూ అందరి ప్రశంసలు పొందుతున్నారు ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ .. ప్రతి సంవత్సరం బ్రహ్మోత్సవాలకు గరుడదేవుని చిత్రాన్ని గీసే గొప్ప అవకాశాన్ని కల్పిస్తున్న దేవాలయ వేదపండితులకు మరియు దేవాలయ కమిటీ వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు



# బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ సభ గ్రాండ్ సక్సెస్ కార్పొరేటర్ బన్నాల

## - బి ఆర్ ఎస్ పార్టీ వరంగల్ రజిత సభకు భారీగా బయలుదేరిన చిల్కానగర్ డివిజన్ నాయకులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 27 (నిజం చెపుతాం) ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి గారి ఆదేశాల మేరకు చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ సభకు కార్పొరేటర్ కార్యాలయం నుండి సుమారు 400 మంది టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులతో బయలుదేరడం జరిగింది. కార్యక్రమంలో కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు అనంతరం పిస్తా హౌస్ చౌరస్తాలో కార్పొరేటర్ గీతా ప్రవీణ్ బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించారు



అనంతరం అక్కడ నుండి ఉప్పల్ బగయతు కి చేరుకొని ఉప్పల్ నుండి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జెండా ఊపి అక్కడ నుండి వరంగల్ సభకు బయలుదేరడం జరిగింది.

# పార్టీ జెండా మోసిన వారికీ అన్ని రకాల పదవులు





## - పార్టీ జెండా మోసిన వారికీ అపారిజాత నర్సింహారెడ్డి, హరివర్ధన్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి,

## -కాంగ్రెస్ పార్టీ డివిజన్, బ్లాక్ కమిటీలకు పోటాపోటీగా దరఖాస్తులు,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఎప్పుడు 27 (నిజం చెపుతాం)కాంగ్రెస్ పార్టీ జెండా మోస్తూ.. పార్టీ కోసం పని చేసిన వారికే అన్ని రకాల నామినేటెడ్ పదవులను ఇవ్వనున్నట్లుగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ పారిజాత నర్సింహారెడ్డి, జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీనే నమ్ముకుని పని చేయడం వల్లనే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు డివిజన్, బ్లాక్ కమిటీలను ఏర్పాటుకు దరఖాస్తుల స్వీకరణ జరిగింది. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ పారిజాత నర్సింహారెడ్డి , జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఔత్సాహికులు ఈ రెండు రకాల పోస్టులకు పోటాపోటీగా దరఖాస్తు చేసుకుంటున్నారు. పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్త ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా పారిజాత నర్సింహారెడ్డి, హరివర్ధన్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి సూచించారు.కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సునీత రావు చెర్లపల్లి,ఉప్పల్,కాప్రా డివిజన్ కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి రజిత పరమేశ్వర్ రెడ్డి ,స్వర్ణరాజ్ శివమణి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు గంగుల లక్ష్మి,మాజీ కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,మహిళ,యూత్ కాంగ్రెస్,ఎస్ సి సెల్,బీసీ సెల్, ఎన్ ఎస్ యు ఐ, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు రకాల పదవులు

# బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించి యాత్రను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి ఏప్రిల్ 27(నిజం చెపుతానిజాంపేట్ మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవం (రజతోత్సవం) సందర్భంగా ఆదివారం నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి భారత రాష్ట్ర సమితి జెండాను ఆవిష్కరించి చలో వరంగల్ బహిరంగ సభ సందర్భంగా యాత్రను ప్రారంభించారు.మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ నారాయణఖేడ్ నియోజకవర్గంనుండి .సుమారు 6000 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు అభిమానులు తరలి వెళ్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సాయిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు జగదీశ్వర్ చారి, శంకరంపేట్(ఆ) మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, సుభాష్,రాఘవులు, రామచందర్ పటేల్, భూపాల్,శ్రీనివాస్



రెడ్డి,తదితరులు ఉన్నారు.

# ఊరూరా గులాబీ జెండా ను ఆవిష్కరించి రజతోత్సవ సభకు తరలిన గులాబీ శ్రేణులు

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి ఏప్రిల్ 27(నిజం చెపుతాం) నారాయణఖేడ్ నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి గారి ఆదేశాల మేరకు నారాయణఖేడ్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,తుర్కపల్లి తాజా మాజీ సర్పంచ్ కుమ్మరి పరమేష్ గారి ఆద్వర్యంలో ఆదివారంతుర్కాపల్లి గ్రామం నుంచి వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రాజతోత్సవ భారీ భాహిరంగ సభకు బయలుదేరిన గులాబీ దండు జై కేసీఆర్ జై భూపాల్ రెడ్డి జై తెలంగాణ జై జై తెలంగాణ నినాదాలతో హొూరెత్తించారు నారాయణఖేడ్ మండల పరిధిలోని ప్రతి గ్రామ గ్రామాన గులాబీ జెండాను ఆవిష్కరించి ఎల్కతుర్తి వరంగల్లో జరుగుతున్న బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభ కు భారీగా బయలుదేరి వెళ్లిన బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు బిఆర్ఎస్



అధినేత కేసీఆర్ సభలో ఏం సందేశం ఇస్తాడని భారీ సంఖ్యలో బయలుదేరిన బిఆర్ఎస్ కార్యకర్తలు.

# శ్రీ గోదా సమేత లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవమునకు ఆహ్వానం

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి ఏప్రిల్ 27(నిజం చెపుతాం) నారాయణఖేడ్ నియోజకవర్గం లోని పెద్ద శంకరంపేట లో జరగబోవు. కళ్యాణ మహోత్సవమునక జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్ గారికి ఆదివారం ఆహ్వాన పత్రిక అందించడం జరిగింది 3/5/2025 నా జరగబోవు



కళ్యాణ%శీ%నకు స్థానిక జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్ గారికి కలసి ఆహ్వాన పత్రిక అందజేసిన విగ్రాం శ్రీనివాస్ గౌడ్ వీరితోపాటు అనీష్ గౌడ్ వెంకగౌడ్ తదితరులు పాల్గొన్నారుఆలయ ధర్మకర్త డాక్టర్ విగ్రా%శీ% శ్రీనివాస్ గౌడ్మాజీ ఎంపిపి విగ్రా%శీ% రామాగౌడ్ పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్. ఎఫ్ సిఐ డైరెక్టర్.

# బిఆర్ఎస్ కార్యకర్తలలో నూతన ఉత్సాహం

జనగాం జిల్లా ఏప్రిల్ 27 ( నిజాం చెపుతం)వరంగల్ జిల్లాలో ఎక్కతుర్తి లో రజితొత్సవ సభ జరుగుతున్నటువంటి బి ఆర్ఎస్ 25 ఏండ్ల మహా బహిరంగ సభకు జనగామ జిల్లాలోని ప్రతి విలేజ్ నుండి బిఆర్ఎస్ కార్యకర్తలు నూతన ఉత్సాహంతో సభకు వెళ్లడం జరిగింది బండ్ల మీద బస్సుల మీద కార్యకర్తలు మరియు ఇతర వాహనాలు లో వెళ్ళారు. గ్రామ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ జెండాని ఎగరవేసి బహిరంగ సభకు బయలుదేరడం జరిగింది. మహిళలు, వృద్దులు ,రైతులు ,కార్మిక కర్షక ప్రజలందరూ నూతన ఉత్సాహంతో బిఆర్ఎస్ బహిరంగ సభకు బయలుదేరడం జరిగింది.



# బిఆర్ఎస్ రజతోత్సవానికి భారీగా తరలిన బిఆర్ఎస్ శ్రేణులు

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం ( నిజం న్యూస్) ఏప్రిల్ 27 నిజాంసాగర్ మండలంలోని నర్సింగ్ రావు పల్లి గ్రామం నుండి బి ఆర్ ఎస్ శ్రేణులు సిల్వర్ జూబ్లీ వేడుకలకు తరలి వెళ్లారు. ముందుగా భారత రాష్ట్ర సమితి 25 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ జెండాను గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దత్త రెడ్డి జెండాను ఆవిష్కరించారు. అనంతరం వరంగల్ లోని ఎలుగతుర్తిలో టిఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ సందర్భంగా నిర్వహించిన భారీ బహిరంగ సభ వేడుకలకు గ్రామం నుండి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు పెద్ద ఎత్తున తరలి వెళ్ళినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సుబ్బరి సాయిలు, మాజీ ఉపసర్పంచ్ విట్టల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పండరి,బాల్ రెడ్డి, సుబ్బురి హన్మాండ్లు, గోవిందరాజు రెడ్డి, బొజ్జ బాలయ్య, మంగలి సాయిలు,



లింగం, అంజిరెడ్డి, రాజిరెడ్డి, సాయిలు, రాజు నాయకులు, కార్యకర్తలు వెళ్లారు.వా

# బిఆర్ఎస్ బాహుబలి సభకు భారీగా తరలిన గులాబీ దండు

## - పార్టీ జెండా ఆవిష్కరించిన మాజీ ఎం ఎల్ ఏ క్రాంతి కిరణ్


అల్లాదుర్గం ఏప్రిల్ 27 (నిజం చెప్తాం)అల్లాదుర్గం.. వరంగల్ లో జరిగే భారీ బహిరంగ సభకు అల్లాదుర్గం మండలం నుండి వందలాదిమంది బిఆర్ఎస్ కార్యకర్తలు, అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో ఆదివారం అల్లాదుర్గం ఐబి చౌరస్తాలో గులాబీ జెండా ఎగరవేసి ర్యాలీతో సభకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ సభతో కాంగ్రెస్ పార్టీ పతనం ఖాయమని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చని ఈ ప్రభుత్వంపై తెలంగాణ ప్రజలు ఆగ్రహం గా ఉన్నారని, అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పల్లె గడ్డ నరసింహులు, మండల ఉపాధ్యక్షులు సాయికుమార్, పిఎసిఎస్ చైర్మన్ దుర్గారెడ్డి,



నాయకులు అంజి యాదవ్, రామ గౌడ్, సుభాష్, శివరాం దశరథ్, రవి, మోహన్ రాథోడ్, నరసప్ప,మహిపాల్ రెడ్డి, రవీందర్ బాల్ రాజ్, మురళి నర్సింలు,మొగులయ్య యాదయ్య తదితరులున్నారు.

# ఉప్పల్ కాలభైరవ ఆలయంలో అమావాస్య పూజలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 27 (నిజం చెపుతాం) ఉప్పల్ బాగా ఎత్తులో స్వయంభుగా వెలసిన కాలభైరవ స్వామి ఆలయంలో సమస్య సందర్భంగా ప్రత్యేక పూజలు హోమాలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో అత్యధిక భక్తులు పాల్గొని ఆలయ పూజారి కన్నయ్య పంతులు రామకృష్ణారావు పంతులు స్వామి వారి దీవెనలు తీర్థప్రసాదాలతో భక్తులను దీవించారు, అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని ఉప్పల్ ప్రజలు ఉండాలని కోరారు, అనంతరం ఆలయ కమిటీ బండారి లక్ష్మారెడ్డిని శాలువాతో సన్మానించారు, విష్ణు డాక్యుమెంట్ రైటర్ పూజల ప్రభాకర్ హెచ్చి బేకరీ పూజల పవన్ పూజల రాఘవ కుటుంబం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో సుమారు 3000 మంది భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు తీసుకొని అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు,, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కంచెమీది శివయ్య



కమ్మ లక్ష్మణ్, షామీర్పేట వినోద్ రెడ్డి, పొట్లూరు ఉపేందర్, బొమ్మల సుధాకర్, ఏం రమాకాంత్ రెడ్డి, షామీర్పేట రాకేష్ రెడ్డి, ఈగ సంతోష్ కాలభైరవ స్వామి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమావాస్య పూజలు విజయవంతం చేశారు

# తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ వేదికగా నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్ లో పాల్గొన్న ఖేడ్ ఎమ్మెల్యే





సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి ఏప్రిల్ 27(నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి అధ్యక్షతన హైదరాబాద్ వేదికగా నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్ లో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి భారత్ సమ్మిట్ ఒక అంతర్జాతీయ వేదిక ఇందులో 100కి పైగా దేశాల నుండి 450 మంది ప్రతినిధులు పాల్గొన్నారు అహింస,సత్యం, న్యాయం, ప్రజాసమ్య%శీ% వంటి కాంగ్రెస్ సిద్ధాంతాలపై దృష్టి సారించి,ప్రపంచ సమస్యల పై ఈ వేదిక చర్చలు జరుగుతున్నాయి,కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ గారి ఆలోచన మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి అధ్యక్షతన ప్రపంచానికి భరత్ నాయకత్వం వహించేల ఈ సమ్మిట్ రూపొందించబడింది ఇందులో సమాచార వాస్తవాలు యువత రాజకీయాల్లో పాత్ర నూతన ప్రపంచ కూటములు వాతావరణ న్యాయం వంటి అంశాలపై చర్చలు జరగనున్నాయి తెలంగాణ ప్రభుత్వం తన అభివృద్ధిని ఈ వేదిక ద్వారా ప్రపంచానికి చాటి చెప్పనుంది, ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ హాజరు కావడం జరిగిందిఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన మంత్రులు ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, వివిధ హోదాలో ఉన్న చైర్మన్లు వివిధ రాష్ట్రాలకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ దిగ్గజ నాయకులు పాల్గొనడం జరిగింది

# పుప్పాల వెంకటేశ్వర్లు కార్యాలయంలో మంకీ బాత్ ను వీక్షించిన బిజెపి కార్యకర్తలు నాయకులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఏప్రిల్ 27( నిజం చెపుతాం ) ఆదివారం పుప్పాల వెంకటేశ్వర్లు రియల్ ఎస్టేట్ ఆఫీస్ వద్ద భారత ప్రధానమంత్రి మన్ కీ బాత్ కార్యక్రమం వీక్షించడమైంది ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ శర్మ బిజెపి సీనియర్ నాయకులు రామ్ రాజ్ యాదవ్ బిజెపి నాయకులు, బూత్ నాయకులు కార్యక్రమాన్ని వీక్షించారు శక్తి కేంద్రం ఇంచార్జ్ సామిరిపేట చంద్రయ్య 380’381’382380 బూత్ అధ్యక్షులు పుప్పాల వెంకటేశ్వర్లు 381 బూత్ అధ్యక్షులు ఎన్ పురుషోత్తం రెడ్డి 382 బూత్ అధ్యక్షులు అశోక్ రెడ్డి కార్యక్రమాన్ని వీక్షించారురెండవ శక్తి కేంద్రం ఇంచార్జ్ పలుగుల యాదగిరి 384’385’386384 బూత్ అధ్యక్షులు శ్రీనివాస్ 385 బూత్ అధ్యక్షులు కావలి



నరసింహ 386 భూత అధ్యక్షులు బోడ విద్యాసాగర్ మొదలగు వారందరూ ఆదివారం భారత ప్రధాన మంత్రి మంకీ బాత్ కార్యక్రమాన్ని శ్రద్ధగా వీక్షించారు

# ఉత్తమ సీఈవో అవార్డు గుండా నాగరాజు పొందటం పట్ల హర్షం

తుంగతుర్తి ఏప్రిల్ 27 నిజం చెపుతాంసూర్యాపేట పట్టణ కేంద్రానికి చెందిన ఆర్యవైశ్య ముద్దుబిడ్డ గుండా పద్మ పాండయ్య కుమారుడైన గుండా నాగరాజు సూర్యాపేటలో ఉన్నతమైన విద్యాభ్యాసం చదివాడు. అనంతరం ఎంబీఏ హైదరాబాదులో పూర్తి చేసి అడ్మిషన్లు మార్కెటింగ్ విభాగంలో ఉన్నతమైన ప్రతిభ కనబరిచిన గాను ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజ్ లో టెక్నికల్ఎడ్యుకేషన్అవార్డు2020-2025 గాను హెచ్ఎంటీవీ సౌజన్యంతో, తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, ప్రముఖ పారిశ్రామికవేత్త నటుడు, నిర్మాత మురళీమోహన్ యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ చైర్మన్ జగదీష్ కుమార్ తెలంగాణ రాష్ట్ర హయ్యర్ ఎడ్యుకేషన్ న్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి చేతుల మీదుగా శనివారం సాయంత్రం అవార్డు పొందాడు. దీనితో కుటుంబ సభ్యులు, తోటి ఉద్యోగులు, మేధావులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కేపిఆర్ఐటి కాలేజ్ సిబ్బంది క్రాంతి కుమార్, రమేష్ ,తదితరులు పాల్గొన్నారు

# పాలకవీడు మండలం రైతు సోదరులుకు సూచన

**- పొలాల మోటార్లు స్టార్ట్ బాక్స్ లు ఇంటికి తీసుక వెళ్ళాలి.**

**- పాలకవీడు ఎస్. ఐ. లక్ష్మి నర్సయ్య.**




పాలకవీడు. 27(నిజం చెపుతాం న్యూస్):పాలకవీడు ఎస్. ఐ లక్ష్మినరసయ్య ఆదివారం సమావేశం మాట్లాడుతూ మండల రైతు సోదరులకి విజ్ఞప్తి. మీ వ్యవసాయ పొలాల దగ్గర ఉన్నటువంటి మోటార్లను,స్టార్టర్లను,కేబుల్ వైర్లను,వ్యవసాయానికి సంబంధించిన వస్తువులను ఇంటి వద్దకు తెచ్చుకోగలరు. మీ యొక్క వ్యవసాయ బావుల దగ్గర ఉన్నటువంటి ట్రాన్స్ఫార్మర్లను ఆఫ్ చేసుకోగలరు ఎందుకంటే ఎండాకాలం గనుక పశువులను వదిలేస్తారు కాబ్బటి అవి వెళ్లి ట్రాన్స్ఫార్మర్ల దగ్గర మేతమేస్తూ అక్కడ వున్న వైర్లు కాళ్లకు తగలడం వలన కరెంట్ షాక్ గురై చనిపోవడం జరుగుతుంది. మీ యొక్క గ్రామాలలో అనుమానితులు కనబడితే పోలీసు వారికి సమాచారం ఇవ్వగలరు. మీయొక్క పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి గుళ్ళల్లో అనుమానితులు రాత్రి సమయంలో చొరబడి తాళాలు పగలగొట్టి బంగారు వెండి వస్తువులతో పాటు హుండీలో ఉన్న డబ్బులు దొంగిలించడం జరుగుతుంది. కాబట్టి ప్రతి ఊరి గుడి కమిటీ వారు ఆ వస్తువులను జాగ్రత్తపరచుకోగలరు. ఎండాకాలం గనుక డాబాలపై పడుకునేవారు మీ ఇంట్లో ఉన్న విలువైన వస్తువులనుజాగ్రత్త భద్రపర్చ కావలి. పాలకవీడు ఎస్. ఐ కె.లక్ష్మి నర్సయ్య సెల్. నెంబర్.8712686055. తెలిపారు.

# అర్య వైశ్య కుటుంబం సభ్యులు దాతల ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమం...

**- ఆదివారం అమావాస్య సందర్బంగా.**

నేరేడుచర్ల, 27(నిజం చెపుతాం న్యూస్) ఆదివారం అమావాస్య సందర్భంగా మహా అన్నా దానం జరిగినది దాతల సహకారంతో దాదాపు 500 మందికి బోజనం పెట్టటం జరిగినది. ప్రతి నెల అమావాస్య రోజు అన్నా దానం జరుగును దాతల సంకల్పంత ప్రతి ఒక్క దాతకు శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి సేవ కమిటీ వారు వారికి మనస్సు పూర్తిగా ధాన్యవాదములు తెలియచేయుచున్నారుఈ కార్యక్రమం లో పాల్గొన్న వారు రాచకొండ శ్రీనివాసరావు,వుటుకురి నటరాజు, పుల్లయ్య, వెంకటేశ్వర్లు, అశోక్, సత్యనారయణ, అంజయ్య, సురేశ్, లచ్చయ్య,వెంకటేశ్వర్లు, హరిప్రసాదు,గోపాలకృష్ణ, అశోక్, రాము, వాసు,అనిల్ గుప్త,



బ్రహ్మం, వాసంతి, భాగ్యలక్ష్మి, సరస్వతి,జ్యోతి,రాధిక, సంధ్యా,నేరేడుచర్ల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి సేవా కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల సొమ్మును స్వాహా చేస్తున్న కె.సి.ఆర్.

**- సి.పి.ఐ. నేత ధనుంజయ నాయుడు డిమాండ్.**

నేరేడుచర్ల, 27(నిజం చెపుతాం న్యూస్): గత 16 నెలలుగా కేవలం రెండు రోజులు మాత్రమే అసెంబ్లీకి హాజరై 16 నెలల జీతభత్యాలు. ప్రభుత్వ పరంగా అన్ని రకాల అలవెన్స్ లు అందుకుంటున్న కెసిఆర్ కు ఆ అర్హత ఉందా అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడుసుటిగా ప్రశ్నించారు ఆదివారం నాడు ఆయన నేరేడుచర్లలోని సిపిఐ కార్యాలయం ప్రజా భవన్ నుంచి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ప్రజా సమస్యల పట్ల ప్రశ్నించాల్సిన అసెంబ్లీ సమావేశాలకు డుమ్మా కొడుతూ, ప్రతి నెల ఎలా జీతం అందుకుంటున్నాడని సుమారు 9 సంవత్సరాలు రాష్ట్ర ముఖ్యమంత్రిగా పని చేసిన వ్యక్తికి ఈ విషయం తెలియదా అని, కనీసం వాళ్ళ పార్టీ రాష్ట్ర సమావేశంలో చర్చించరా ఆయన ప్రశ్నించారు ఇటీవల కేటీఆర్ పత్రికలతో చిట్ చాట్ నిర్వహిస్తూ కేసిర్ అసెంబ్లీకి వస్తే ముఖ్యమంత్రి పారిపోతాడని వ్యాఖ్యారించారనినిజానికి ఎవరుపారిపోయి ఫామ్ హౌస్ లో దాక్కున్నాడో ప్రజలకు వివరించాలని, ఒకపక్క దేశంలో ఉగ్రవాదం వెర్రి తలలు వేస్తూ అమాయక



ప్రజలను బలి తీసుకుంటుంటే మరోపక్క ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతుంటే వాటి పట్ల స్పందనలేని వారికి ప్రజలు తగు గుణపాఠం నేర్పాలని, ప్రజలకు మాయమాటలు చెప్పి తెలంగాణ యాసలో గారడీ మాటలు చెబితే నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని, ప్రజలు చాలా విజ్ఞులని తమ సమస్యలపైగా ఎవరు గొంతు ఎత్తి ప్రశ్నిస్తారో వారికే అండగా ఉంటారనే విషయాన్ని గమనించాలని ఆయన హితవు పలికారు.

# రజతోత్సవ సభకు తరలి వెళ్లిన బిఆర్ఎస్ శ్రేణులు

హుజూర్ నగర్ ఏప్రిల్ 27 నిజం చెపుతాం న్యూస్ నా స్వప్నం నా ధ్యేయం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించటం అంటూ ఉద్యమ నేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాడు తెలుగుదేశం పార్టీకి డిప్యూటీ స్పీకర్ పదవికి రాజీనామా చేసి 2001 ఏప్రిల్ 27న జలదృశ్యంలో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఏర్పాటు చేయడం జరిగిందని మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి అన్నారు పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు వరంగల్ లో ఏర్పాటుచేసిన పార్టీ రజతోత్సవ సభకు తరలివెల్లుతూ అమరవరం గ్రామంలోని మాజీ సర్పంచ్ గుజ్జుల సుజాత అంజిరెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షులు కామిశెట్టి వెంకటేశ్వర్లతో కలసి పలుచోట్ల పార్టీ జెండాలను ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 60 సంవత్సరాల సమైక్య పాలనలో అన్ని రంగాలలో తెలంగాణను వివక్షకు గురిచేసిన ఆంధ్ర పాలకుల కుట్రలను తెలంగాణ సమాజం ముందు విడమర్చి వివరిస్తూ తెలంగాణ ప్రజల్లో భావచైతన్యం కలిగించి ఈ ప్రాంత ప్రజల చిరకాల స్వప్నం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిపెట్టిన ఉద్యమ దీశాలి కేసీఆర్ అన్నారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయిన తర్వాత తెలంగాణ ప్రజల దీవెనలతో అధికారం చేపట్టిన ఉద్యమ నేత కేసీఆర్ 10 సంవత్సరాల పాలనలో దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలతో తెలంగాణను దేశంలో అగ్రభాగాన నిలిపిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందని పేర్కొన్నారు వరంగల్ వేదికగా నాటి టిఆర్ఎస్ నేడు బిఆర్ఎస్ పార్టీ 24 వసంతాలు పూర్తిచేసుకుని 25వ వసంతంలో అడుగుపెడుతున్న ఈ సందర్భంలో గత 25 సంవత్సరాలుగా పార్టీ ఎదుర్కొన్న అనేక జయ అపజయాలను మరియు నేడు దేశంలో రాష్ట్రంలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండ గడుతూ బలమైన ప్రతిపక్ష



పార్టీగా ప్రజల పక్షాన ప్రజా సమస్యల పై పోరాటం చేస్తూ రాజకీయ ఎదురవుతున్న సవాళ్లను ఎదుర్కొనడంలో బిఆర్ఎస్ పార్టీ అనుసరించవలసిన వ్యూహాలను ప్రజా పోరాటాలను అందుకు సంబంధించిన ఉద్యమ కార్యచరణను వరంగల్ రజతోత్సవ సభ వేదికగా యుద్ధ వీరుడు కేసీఆర్ ప్రకటిస్తారని అన్నారు ఈ సభకు హుజూర్నగర్ నియోజకవర్గం నుండి వేలాదిమంది తరలిపోవడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బాల సైదులు మండల నాయకులు సారెడ్డి భాస్కర్ రెడ్డి అన్నెం కొండారెడ్డి వుస్తెల చిన్న లింగారెడ్డి సామల మట్టా రెడ్డి ఉస్తేలగురువారెడ్డి మిర్యాల శ్రీనివాస్ తేళ్ల నాగేష్ నంది రెడ్డి సైదిరెడ్డి కొప్పుల రాంరెడ్డి తేనె ధనయ్య శ్రీనివాస్ రెడ్డి కందుల సుధీర్ రెడ్డి కనుకుంట్ల సతీష్ మద్దుల లింగరాజు సురేందర్రెడ్డి మద్దుల కృష్ణ దేవదానం తదితరులు పాల్గొన్నారు

# కనకదుర్గ ఆలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రత్యేక పూజలు

హుజూర్నగర్ ఏప్రిల్ 27 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ పట్టణంలోని స్వయంభు కనకదుర్గాదేవి ఆలయంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దేశ్ ముఖ్ రాధిక అరుణ్ కుమార్ దంపతులు, జిల్లాకోర్టు ఏజిపి శ్రీనివాసుల రేణుక రవికుమార్ దంపతులు ఆదివారం కనకదుర్గ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటి చైర్మన్ బాచిమంచి కొండయ్య - రాజ్యలక్ష్మి దంపతులు వారిని సాంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికి శాలువా గజమాలతో సత్కరించారు. మరిన్ని ఉన్నతమైన పదవులను అలంకరించాలని అమ్మవారి ఆశీస్సులు వారికి ఎప్పుడూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు నరసింహాచార్యులు ధూళిపాళ రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు



# తైక్వాండో లో గోల్డ్ మెడల్ సాధించిన కొణతం గమన్ రెడ్డి

నేరేడుచర్ల,27 (నిజం చెపుతాం న్యూస్): నేరేడు చర్లకు చెందిన కొణతం గమన్ రెడ్డి తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ ఆద్వర్యం లో హైదరాబాద్ యూసఫ్ గూడ లో జరిగిన మొదటిఇండో నేపాల్ ఇంటర్నేషనల్ చాంపియన్షిప్ 2025 అండర్ 22 కిలోల విభాగం లో గోల్డ్ మెడల్ సాధించారు. బ్లాక్ బెల్ట్ గ్రేడ్ లో ఉన్న గమన్ రెడ్డి ఇప్పటివరకు జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్తాయిలో మొత్తం 8 మెడల్స్ గోల్డ్-5, సిల్వర్-3సాధించారు. 2025 లో పంజాబ్, శ్రీలంక, అర్జెంటీనా లో జరగబోతున్న ప్రపంచ స్థాయి పోటీలకు సన్నద్ధం అవుతున్నారు.. అల్కాపూర్ టౌన్ షిప్ లోని మార్నింగ్ రాగా కమ్యూనిటీలో నివాసం ఉంటున్న గమన్ రెడ్డి, స్కాలర్స్ అకాడమి లో 5వ తరగతి విద్యనభ్యసిస్తున్నారు, టౌన్ షిప్ లో ఉన్న కోచ్ సైకం సుబ్బారావు సిట్స్ సంస్థ లో శిక్షణ పొందుతున్నారు. గమన్ రెడ్డి నేరేడుచర్ల మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణ రెడ్డి, విజయలక్ష్మి ల మనుమడు. గోల్డ్ మెడల్ సాధించడం పట్ల తల్లిదండ్రులు కొణతం ఉదయ్ కుమార్ రెడ్డి, శోభన కుటుంబ సభ్యులు, ఇన్స్టిట్యూట్ నిర్వాహకులు, మార్నింగ్ రాగా నివాసితులు, స్కాలర్స్ అకాడమి ఉపాధ్యాయులు అభినందించారు.




# ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్నం

**- రైతు సింగం మోహన్ రా వుకు 70,000 రూపాయలు నష్టం.**

నేరేడుచర్ల, 27(నిజం చెపుతాం న్యూస్ ): ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్నం నేరేడుచర్ల పట్టణ పరిధిలోని జానపాడు రోడ్డు ఆర్కే అపార్ట్మెంట్ ఎదురుగా సందులో రైతు సింగం మోహన్ రావు 5 ఎకరాల గడ్డివాము ఆదివారం రోజు ఉదయం వరి గడ్డి వాము కు నిప్పు అంటుకొని పూర్తిగా కాలిపోయింది రైతు మోహన్ రావుకు 70000 రూపాయలు నష్టం జరిగింది హుజూర్ నగర్ ఫైర్ స్టేషన్ కి ఫోన్ చేయగా వెంటనే ఫైర్ ఇంజన్ సాయం తో సిబ్బంది గడ్డి వాము పై ఉన్న మంటలను అర్పారు చుట్టుపక్కల ప్రమాదాలు జరగకుండా చూశారు మోహన్ రావు మాట్లాడుతూ నా పశువులకు గడ్డి దగ్నమైంద నన్ను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరారు.



# రజతోత్సవ సభకు తరలిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు

నేరేడుచర్ల, 27 /నిజం చెపుతాం న్యూస్: వరంగల్ జిల్లా ఎల్కతుర్తి వేదికగా నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు మండలంలోని అన్నీ గ్రామాల నుంచి భారీ స్థాయిలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు,అభిమానులు ఆదివారం స్వచ్ఛందంగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు గులాబీ జెండాలను ఆవిష్కరించారు. కోలాట బృందాలు, డప్పుకళాకారుల నృత్యాలు, బాణా సంచా బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు, ప్రజలు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాల్లో ఓరుగల్లు బాట పట్టారు. .ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు అరిబండి సురేశాబాబు, పిఎసిఎస్ చైర్మన్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీదర్, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు,




మాజీ మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ అనంతు శ్రీనివాస్, పట్టణ, మండల ప్రధాన కార్యదర్శులు చిత్తలూరి సైదులు, ఎల్లబోయిన లింగయ్య, నాయకులు మార్కండయ్య, పిచ్చిరెడ్డి, శ్రీను, సుందరయ్య, బషీర్, నర్సింహా, పుల్లయ్య, రామస్వామి, అనంత్రెడ్డి, నవీన్, పంగ శ్రీను, సైదిరెడ్డి, వెంకన్న, లచ్చిరెడ్డి, సైదులు, భరత్, వినాయకరావు, నర్సిరెడ్డి, రాంరెడ్డి, రాజేష్, శేఖర్, నర్సింహారావు, రవిందర్, తదితరుల పాల్గొన్నారు.

# వాసవి వనిత క్లబ్ లెజెండ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

హుజూర్ నగర్ ఏప్రిల్ 27 నిజం చెపుతాం న్యూస్ వాసవి క్లబ్ %ఐ% వాసవి వనిత క్లబ్ లెజెండ్ హుజూర్నగర్ వారి ఆధ్వర్యంలో అమావాస్య అన్న ప్రసాద వితరణ (అన్నదానం) దాతల సహకారంతో 300 మందికి పైగా జరిగినది జెడ్ సి రామ నరేష్ వాసవి క్లబ్ అధ్యక్షుడు కరాలపాటి పాపారావు ప్రధాన కార్యదర్శి వీరవల్లి వెంకటేశ్వర్లు కోశాధికారి ఉప్పల వెంకటేశ్వర్లు వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు పోలిశెట్టి ఝాన్సీ రాణి కార్యదర్శి తిపురిశెట్టి ప్రవళిక హరీష్ పోలిశెట్టి వెంకటేశ్వర్లు దాస నాగేశ్వరావు కనమర్లపూడి మురళి గెల్ల కొండలరావు మాధవ్ సతీష్ శ్రీనివాసరావు స్వామి గోపి గుడిపాటి ప్రవీణ్ దోర్నాల దయాకర్ ఆత్కూరి ఆంజనేయులు చిరంజీవి నాని దుర్గాప్రసాద్ రాములు చలవాది ఆదినారాయణ రాజేశ్వరి చల్లా నిత్యశ్రీ అరుణ భూపతి



వరలక్ష్మి చేపూరి పావని సోమిశెట్టి ప్రవంతి మనీ అపర్ణ మౌనిక తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

తుంగతుర్తి ఏప్రిల్ 27 నిజం చెపుతాంతుంగతుర్తి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఆదివారం 2000%-%2001 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పదోతరగతి వరకు చదివిన విద్యార్థులు 24 ఏళ్ల తర్వాత ఒకచోట కలుసుకొని ఒకరికి ఒకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. చిన్ననాటి పాఠశాల జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువుతో ఈరోజు వివిధ స్థాయిలో ఉన్నామని తెలిపారు. అనంతరం తమకు పాఠాలు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆనాటి గురువులు కాసం మల్లయ్య, పాలవరపు సంతోష్, ఆకారపు రాములు, సుదర్శన్, ఓరుగంటి అంతయ్య, ముచ్చ సురేందర్ రావు, ఫజల్, మేనేని మాధవరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, పూర్వ



విద్యార్థులు రేగటి భాస్కర్, మల్లెపాక సాయిబాబా, ఎనగందుల రవి, కొమరయ్య, భాషమియా, సురేష్, వెంకన్న, కిరణ్, నిర్మల, మంజుల, ఉప్పలయ్య, కటకం నాగరాజు, వెంకన్న శ్రీకాంత్ గోపగాని మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలు ఉన్నంతకాలం ఎర్రజెండా ఉంటుంది

### - సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

చిలుకూరు ఏప్రిల్ 27:( నిజం చెబుతాం న్యూస్ )ఈ దేశంలో పేదరికం ఉన్నంతకాలం ఎర్రజెండా పార్టీలు ఉంటాయని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం చిలుకూరు మండలం బేతవోలు గ్రామంలో కామ్రేడ్ దొడ్డ నరసయ్య భవనంలో (సిపిఐ పార్టీ కార్యాలయం) శాఖ మహాసభలు ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభలకు పోరెడ్ల ఉపేందర్, తాళ్లూరు రామారావు అధ్యక్షతన జరిగిన సభకి హాజరైన మాట్లాడుతూ దేశంలో పేదరిక రోజు రోజుకు పెరిగిపోతూ సంపద కొద్ది మంది చేతులు బందీగా మారిందని అది కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మరింత పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దశలో కమ్యూనిస్టు పార్టీలు మరింత బలపడాలని దానికోసం కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలని కోరారు. గ్రామంలో రెండు నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఒక్కొక్క కమిటీకి 15 మందిని ఎంపిక చేసి మొదటి డివిజన్ కార్యదర్శిగా బెజవాడ వినోదు,




సహాయ కార్యదర్శిగా కడారి నరేష్, రెండో డివిజన్ కార్యదర్శిగా తాళ్లూరు వెంకటయ్య, సహాయ కార్యదర్శిగా అలవాల రాజేష్ ను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి చేపూరి కొండలు, చిలుకూరు శాఖ కార్యదర్శి లు ఎస్ కే సాయి బెల్లి, చిలువేరు ఆంజనేయులు, మండల నాయకులు పిల్లుట్ల కనకయ్య, తాళ్లూరు మట్టయ్య, పెద మల్లయ్య మహమ్మద్ ఖాజామీయా, బెజవాడ నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బోనకల్ మండలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

బోనకల్ : ఏప్రిల్ 27. నిజం చెపుతాం:ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసు మేరకు బోనకల్ మండలానికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం మండలంలోని తూటికుంట్ల గ్రామంలో ఆదివారం జరిగింది. బోనకల్, గార్లపాడు, గోవిందాపురం, జానకీపురం, ముష్టికుంట్ల, పెద్దబీరవల్లి, రామాపురం, తూటికుంట్ల గ్రామాలకు చెందిన 23 మందికి రూ. 6,93,500 విలువైన చెక్కులను మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టెలికాం అడ్వయిజరీ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఆత్మకమిటీ డైరెక్టర్ తుళ్లూరి లక్ష్మినర్సయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దొంతు నారాయణ, సాధినేని రాంబాబు, కన్నెటి సురేష్, బోయినపల్లి మురళి, గొడుగు కృష్ణ, ఏసుపోగు యేలియేలు, చిలకా శివ, ఇరుగు కృష్ణ, రాములు, తుళ్లూరి రామయ్య, కమతం లక్ష్మయ్య, తుళ్లూరి వెంకటేశ్వర్లు,



నల్లమోతు శ్రీను, ముక్తారపు వెంకటేశ్వర్లు, కంచర్ల వెంకటేశ్వర్లు, రమేష్, ఊటుకూరు శ్రీను, మూడు రామకృష్ణ, వంగూరి శ్రీను, చిగూరుపాటి కృష్ణ, మోదుగు కోటయ్య, సురభి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆట మొదలైంది ఆపేది ఎవడ్రా...

**- చలో వరంగల్ రజతోత్సవ సభకు**
**- ముజాహిద్ పురం, సు ద్ధ వాగు తండా, బహిరంగ సభకు బయలుదేరిన, బి ఆర్ ఎస్ కుటుంబ సభ్యులు**
**- పేదలకు అండగా నిలిచేది గులాబీ జెండా మళ్లీ వచ్చేది మన కేసీఆర్ సారే గుర్తుంచుకో**

పాలేరు ఏప్రిల్ 27 నిజం చెబుతాం న్యూస్,,తిరుమలాయపాలెం మండలం సు ద్ధ వాగు తండ గ్రామపంచాయతీ లో ఈరోజు బహిరంగ సభకు బయలుదేరడం జరిగింది, గత పది సంవత్సరాలు పరిపాలనలో, ఏ ఒక్కరి ని చిన్న పెద్ద తేడా లేకుండా బడుగు బలహీన వర్గాలకు కన్నీరు పెట్టకుండా పరిపాలించిన ప్రభుత్వం గులాబీ జెండా, ఈ ప్రభుత్వములో మీ అందర్నీ దళిత బిడ్డలను ఉన్నంత స్థాయి వరకు చేసింది ఈ జండే, అలాంటి నాయకుడిని చూడటానికి ఎదురుచూస్తున్న వేలాది జనాల గొంతుకై వస్తుండు మన కేసీఆర్ సార్, నిరుపేదలకు ఇస్తానన్న హామీల మీద, మన తరుపున గులాబీ జెండా నాయకుల మీద కార్యకర్తల మీద అక్రమ కేసులు పెట్టి హింసిస్తుంటే, వాటిని భరించలేక మన కేసీఆర్ నాయకత్వంలో అందరిని సమానంగా చూసింది, మన గులాబీ



జెండా, మన పాలేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సుద్ద వాగు తండ గ్రామ పంచాయతీ గ్రామస్తులు పాల్గొనటం జరిగింది,ఈ కార్యక్రమానికి నాయకులు కార్యకర్తలు వేల సంఖ్యలో పాల్గొన్నారు, బానోత్ ఆర్మీ రవి, మోహన్, పాచ్చ నాయక్,లోక్య, సైదులు, సుమన్, మోహన్, నరేష్, వెంకట రాములు, శ్రీను, హరి, వినోద్, వంకడోత్ బాలు, హరి, గణేష్, అనిల్, డల్లు, మల్లుసూర్ దాసరి లింగస్వామి, అనిల్, హరి సింగ్, రాంబాబు, వెంకన్న, భానోత్ ఎంకన్న, శ్రీరాములు, శ్రీను, పుల్లూరి మహేష్ నాగరాజ్ ప్రభాకర్, తంది తరువులు పాల్గొన్నారు,

# దైవ సన్నిధిలోని గోమాతలకు గ్రాసం పంపిణీ

గరిడేపల్లి ఏప్రిల్ 27 (నిజం చెబుతాం) ఆదివారం రోజు సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం నుండి మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో ఉన్నటువంటి గోమాతలకు గ్రాసం పంపిణీ గడ్డి దాతలు మోదాల పిచ్చయ్య ఎల్లమ్మ దంపతులు, త్రిపురం లక్ష్మారెడ్డి నాగలక్ష్మి దంపతులు, ట్రాక్టర్ దాత మేకపోతుల గోపయ్య త్రివేణి దంపతులు, డీజిల్ దాత ఎర్ర గొర్ల నరసింహ వరలక్ష్మి దంపతులు ఒక ట్రాక్టర్ గడ్డిని, మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో ఉన్నటువంటి గోమాతలకు అందజేశారు. అదేవిధంగా చామకూరి వీరబాబు నాగలక్ష్మి దంపతులు స్వంత ఖర్చులతో ట్రాక్టర్ గడ్డిని పంపిణీ చేయడం జరిగింది. కొలిపాక కృష్ణ రేణుక దంపతులు సొంత ఖర్చులతో మరొక ట్రాక్టర్ గడ్డిని పంపిణీ చేశారు. అప్పన్నపేట గ్రామానికి చెందిన మేకపోతుల వెంకటేశ్వర్లు సుజాత దంపతులు మరొక ట్రాక్టర్ గడ్డిని స్వంత ఖర్చులతో తరలించినారు. అంతేకాకుండా విడతలవారీగా ఆదివారం రోజు వరకు గరిడేపల్లి మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల భక్తులు సుమారు 30 ట్రాక్టర్ల గడ్డిని మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో ఉన్న గోమాతల కొరకు పంపిణీ చేయడం జరిగింది. ఇదే స్ఫూర్తితో గోమాతలకు భక్తులు తమకు తోచినంత గ్రాసం వితరణ చేయాలని పలువురు



అభిప్రాయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో పుట్ట బక్కయ్య, మేకపోతుల పురుషోత్తం, కొలిపాక కృష్ణ, బెల్లంకొండ ఉపేందర్, నాగయ్య, శ్రీను, చిక్కుల పిచ్చయ్య, మేకపోతుల వెంకటేశ్వర్లు మరియు భక్తులు పాల్గొన్నారు. ఇంకా ఎవరైనా గడ్డి దాతలు ఉంటే ఈ క్రింది నెంబర్లకు తెలియజేయగలరు. 9966773352 9160413645

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**- బద్దం కృష్ణారెడ్డి-**

కోదాడ, ఏప్రిల్ 27 (నిజం చెపుతాం)ఉచిత వైద్య శిబిరాలను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శాంతినగర్ మాజీ సర్పంచ్ బద్దం కృష్ణారెడ్డి అన్నారు ఆదివారం అనంతగిరి మండల పరిధిలోని శాంతినగర్ గ్రామంలో శ్రీ రామచంద్ర పాలి క్లినిక్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ కోదాడ వారిఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని హాస్పటల్ నిర్వాహకులు శెట్టి వెంకటేశ్వర్లు ,శెట్టి రవికుమార్ కలిసి ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీ రామచంద్ర పాలి క్లినిక్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సేవలు అభినందనీయమని కొనియాడారు వారు కోదాడ పరిసర ప్రాంతాలలో అనేక ఉచితవైద్య శిబిరాల ద్వారా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని ముందు ముందు కూడా వారి సేవలు పేద ప్రజలకు అందించాలని కోరారు శాంతినగర్ లో నిర్వహించే ఉచిత సేవ శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని మంచి అనుభవం ఉన్న వైద్యులు వద్ద చూయించుకోవాలని తెలిపారు వైద్య పరీక్షలు అనంతరం రోగులకు ఉ



చితంగా మాత్రలు పంపిణీ చేస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్లు కోలా యశ్వంత్ కుమార్ డాక్టర్ ఇండ్ల స్వప్న డాక్టర్ కోలా ప్రవీణ్ కుమార్ కోలా కొండలు వైద్య సిబ్బంది గ్రామ పెద్దలు బద్దం భద్రారెడ్డి, గునుకుల గోపాల్ రెడ్డి బద్దం పుల్లారెడ్డి చీకుల లక్ష్మారెడ్డి ,,బద్దం వెంకటరెడ్డి, సురభి చిన్న, నీలం నాగభద్రం తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాద దిష్టిబొమ్మను దగ్ధం చేసిన సిపిఎం

బోనకల్, ఏప్రిల్ 27. నిజం చెపుతాం:ఈనెల 22వ తారీఖున జమ్మూ కాశ్మీర్ లోని పహల్ గామ్ కు పర్యటనకు వచ్చిన పర్యాటకులను పాకిస్తాన్ కు చెందిన లస్కరే తోయిబా ఉగ్రవాద సంస్థకు చెందిన ఉగ్రవాదులు అత్యంత విచక్షణ రహితంగా జరిపిన కాల్పుల్లో 26 మంది భారతీయులు మరణించారు. ఉగ్రవాద చర్యను సిపిఎం మండల కమిటీ తీవ్రంగా ఖండిస్తూ ఆదివారం సిపిఎం ఆఫీసు నుండి బోసు బొమ్మ సెంటర్ వరకు నిరసన ర్యాలీ చేసి బోసు బొమ్మ సెంటర్లో ఉగ్రవాద దిష్టిబొమ్మను దహనం చేయటం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం బోనకల్ మండల కార్యదర్శి కిలారు సురేష్ మాట్లాడుతూ పర్యటన నిమిత్తం వచ్చిన పర్యాటకులపై ఉగ్రవాదులు కాల్పులు జరపటం అత్యంత హేయమైన చర్యని, భారత భద్రత దళాల లోపం స్పష్టంగా కనిపిస్తుందని, భద్రతా దళాల లోపంపై, ఉగ్రవాదుల విచక్షణ రహిత కాల్పులపై భారత ప్రభుత్వం భారత ప్రజలకు సమాధానం చెప్పాలని, అత్యంత త్వరగా పర్యటకులపై కాల్పులు జరిపిన ఉగ్రవాదులను పట్టుకొని కోర్టులో విచారణ పేరిట కాలం వృధా చేయకుండా వెంటనే ఉరితీయాలని, ఉగ్రవాదులను, టెర్రరిజాన్ని కూకటి వేళ్ళతో రూపుమాపే బాధ్యత భద్రతా దళాలపై, కేంద్ర ప్రభుత్వంపై ఉన్నదని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు పిల్లలమర్రి వెంకట అప్పారావు, కూచిపూడి మురళి,



గుగులోతు నరేష్, దొండపాటి సత్యనారాయణ, తెల్లాకుల శ్రీనివాసరావు, సిఐటియు మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు, బూర్గుల అప్పాచారి,చలమల హరికిషన్ రావు, చలమల అజయ్ కుమార్, బొప్పాల రమేష్, ఉప్పర శ్రీను, ఉప్పర నవ్య, గద్దె రామారావు, కొండేటి అప్పారావు, రచ్చ శివ, ఎస్.కె షీలార్, చేపూరి వెంకటేశ్వర్లు, కంసాని సూర్యప్రకాశరావు తదితరులు ఉగ్రవాద దిష్టిబొమ్మ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వార్త సేకరణ పై వెళ్లిన విలేకర్ పై దాడి...అమానుషం..

### -దాడీ కి పాల్పడిన వారిపై. చర్యలు తీసుకోవాలి... సీనియర్ ప్రెస్ క్లబ్

చర్ల ఏప్రిల్ 27 (నిజం చెపుతాం) వార్త సేకరణకు వెళ్లిన విలేకరిపై తప్పుడు ఆరోపణలు చేసి దాడి చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని సీనియర్స్ ప్రెస్ క్లబ్ విలేకరులు ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చర్ల మండలం సాయి నగర్ కాలనీలోని కన్యకా పరమేశ్వరి ఆలయం పక్కన ఉన్న ప్రభుత్వ భూములను కబ్జా చేసి అక్రమంగా ఇల్లు నిర్మించుకున్న వారి గురించి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో విచారణ నిమిత్తం ఫిర్యాదుదారులతో కలిసి రెవిన్యూ ఆర్ ఐ. సత్యనారాయణ తో ఆ ప్రాంతానికి వెళ్లారు. ఈ సమాచారాన్ని వార్తగా మలిచేందుకు అక్కడికి వెళ్లి ఆర్ఐ విచారిస్తున్న సమయంలో ఫోటోలు వీడియోలు తీసిన తెలంగాణ ఎక్స్ప్రెస్ విలేఖరి చెన్నం పవన్ కుమార్ పై కబ్జాదారులు తప్పుడు ఆరోపణలు చేసి దాడి చేయడం వారి బరితెగింపు తనానికి నిదర్శనమని అన్నారు. తప్పులు కప్పిపుచ్చుకునేందుకే వారు అబద్ధపు



ఆరోపణలు చేసి విలేకరులపై కూడా దాడికి వెనుకాడడం లేదని మండిపడ్డారు. ఈ ఘటనకు బాధ్యులను శిక్షించాలని. కబ్జా భూమిని రెవెన్యూ అధికారులు స్వాధీనం పరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ప్రెస్ క్లబ్ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు పాల్గొన్నారు

# నూతన సీఐ మరియు ఎస్ఐ లను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

భద్రాచలం ఏప్రిల్ 27 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచల పట్టణ సీఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన మండేపల్లి నాగరాజు,ని మరియు నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన గంజి స్వప్న,ని భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పుష్పగుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో.టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్, ఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, భద్రాచల హెూటల్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డి బత్తుల కృష్ణారెడ్డి, భద్రాచల లాడ్జి అసోసియేషన్ మెంబర్ ధనకొండ ప్రసన్న



ఓబీసీ సెల్ నాయకులు రాగం సుధాకర్, ఐ.ఎన్.టి.యు.సి నాయకులు మాగపూ రాజు,ఆర్జి సోషల్ మీడియా అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదాన్ని నిర్మూలించాలి....

**- సిఐటియు పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు...**
**- సిఐటియు ఆధ్వర్యంలో కాశ్మీర్ మృతులకు ఘన నివాళి...**



భద్రాచలం ఏప్రిల్ 27( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:పర్యటకులపై అత్యంత దుర్మార్గంగా కాల్పులు జరిపి మారణహోమం సృష్టించిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని సిఐటియు పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు సీనియర్ నాయకులు గడ్డం స్వామి డిమాండ్ చేశారు. ఆదివారం సిఐటియు ఆధ్వర్యంలో పట్టణంలోని వివిధ కార్మిక కూడలి ల వద్ద కాశ్మీర్ మృతులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ నలుమూలల నుండి కాశ్మీర్ అందాలను చూసేందుకు పర్యటకులు వేల సంఖ్యలో వస్తుంటారని అటువంటి సున్నితమైన ప్రదేశాలలో ఇటీవల కేంద్ర ప్రభుత్వం భద్రతను తగ్గించిందని వారు ఆరోపించారు. పాకిస్తాన్ నుండి తీవ్రవాదులు భారతులకు ప్రవేశించి సుమారు 15 నిమిషాల పాటు కాల్పులు జరిపిన సైనికులు గాని పోలీసులు గాని అక్కడికి చేరుకోలేదు అంటే భద్రత వైఫల్యం ఏ స్థాయిలో ఉందో కొట్టొచ్చినట్టు కనబడుతుందని అన్నారు. తీవ్రవాద ప్రభావిత ప్రదేశాలలో నిగాను భద్రతను పెంచాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఘటనతో కాశ్మీర్లో ఎన్నో వేలమంది ఉపాధి కోల్పోతున్నారని ఉగ్రవాదం ఏ మతంలో ఉన్న దానిని ఎంతమందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని ఈ సందర్భంగా శరత్ బాబు స్వామిలు స్పష్టం చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఉగ్రదాడిలో మృతి చెందిన కుటుంబాలకు సానుభూతిని తెలుపుతూ మృతులకు నివాళులు అర్పించే కార్యక్రమాలు చేపట్టామని అంతేకాకుండా దేశంలో శాంతి నెలకు నేందుకు సిఐటియు అన్ని విధాల కృషి చేస్తుందని అన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణ వ్యాప్తంగా అన్ని కార్మిక వాడల వద్ద శాంతి సామరస్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని స్పష్టం చేయగా ఈ కార్యక్రమంలో సిఐటియు కోర్ కమిటీ సభ్యులు పారేలి సంతోష్ కుమార్ చాట శ్రీనివాసరావు చెన్నుపాటి ముఠా సంఘం నాయకులు శ్రీను నరసింహ రావు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# దమ దమ డప్పుల మోత మన రాజగోపాల్ రాక అంటూ దద్దరిల్లిన అభినందన సభ



మునుగోడు ఏప్రిల్ 27 (నిజం న్యూస్): మునుగోడు పట్టణంలోని పిఆర్ఆర్ గార్డెన్లో శాసనసభ్యుల కోటాలో ఎన్నికైన సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరైన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి
ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ని సన్మానించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఎమ్మెల్సీ గా ఎన్నికైన నెల్లి కంటి సత్యం కి అభినందనలు కొత్తగూడెం మునుగోడు రెండు టికెట్లు సిపిఐ కి కేటాయించాలని ఆరోజు నిర్ణయం జరిగింది. నన్ను సిపిఐ వాళ్ళు గెలిపించారు ఇచ్చిన మాట కోసం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ ఇచ్చిందితెలంగాణలో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి కాంగ్రెస్ పార్టీతో సిపిఐ పార్టీ చేతులు కలిపింది తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు విషయంలో సిపిఐ పాత్ర చాలా ఉందికాంగ్రెస్ సిపిఐ ఏకమైతే వేరే పార్టీనే ఉండదు ఇక్కడగతంలో టిఆర్ఎస్ రిజర్వాయర్లు కట్టింది గాని నీరు ఎక్కడి నుండి తీసుకురావాలో చెప్పలేదు ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎదుల్ల రిజర్వాయర్ నుండి శివన్న గూడెం వరకు నీరు వచ్చేలా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. మునుగోడు నియోజకవర్గం లో ప్రతి ఎకరాకు సాగునీరు అందించే బాధ్యత నాతో పాటు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పైన ఉంది హైదరాబాద్ కు ఆమడ దూరంలో ఉన్న మునుగోడు నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదు నియోజకవర్గ అభివృద్ధికి నాతోపాటు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కలిసి పనిచేస్తాంపేదవాడి ఆకలి నింపడానికి సన్నబియ్యం పథకం ప్రజాప్రభుత్వం ప్రవేశపెట్టిందిఉత్తంకుమార్ రెడ్డి నాయకత్వంలో ప్రతి పేదవాడు కడుపునిండా అన్నం తింటున్నాడు
మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం 500 కి సిలిండర్ ఇస్తున్నాం అప్పుల పాలైన తెలంగాణను రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో గాడిన పెట్టాల్సిన బాధ్యత ప్రజాప్రభుత్వం పై ఉంది.అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యల పైన మాట్లాడని వ్యక్తి(కేసీఆర్) ఈరోజు సభలు పెట్టి మాట్లాడుతున్నాడు ఉచిత కరెంటును ప్రవేశపెట్టిందే కాంగ్రెస్ పార్టీకాంగ్రెస్ అంటేనే కరెంటు కరెంటు అంటేనే కాంగ్రెస్పా ర్టీలకతీతంగా నిజమైన లబ్ధిదారులకు, నిజమైన పేదలకు ప్రభుత్వ పథకాలు అందేలా ఇద్దరం కృషి చేద్దాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసిమెలిసి పోటీ చేద్దాంమీరు మేము వేరు గాదు చొక్కా రంగు ఒక్కటే వేరు అందరి రక్తం ఒకటేపార్టీలు వేరైనా మనందరం ఒకటే పేదల అభ్యున్నతికి తోడ్పడాల దేశము మొత్తం చెప్పుకునేలా కాంగ్రెస్ కమ్యూనిస్టు పార్టీలు కలిసి మునుగోడు సిపిఐ జాతీయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి తు మాట్లాడుతూజాతీయ కాంగ్రెస్ పార్టీ రెండు వాగ్దానాలు ఇచ్చింది లిఒకటి రాజగోపాల్ రెడ్డి గారికి మంత్రి పదవి
ఇంకొకటి సిపిఐ పార్టీకి ఎమ్మెల్సీ
రాజగోపాల్ రెడ్డి నామినేషన్ రోజే మునుగోడుకు ఎమ్మెల్సీ అని ప్రకటించడం జరిగింది
రాజగోపాల్ రెడ్డి చొరవతో జాతీయ నాయకత్వాన్ని అంగీకరింపజేసి మునుగోడు నియోజకవర్గానికి ఎమ్మెల్సీ తీసుకొచ్చారు
రాజగోపాల్ రెడ్డి గారికి మంత్రి పదవి హామీ కూడా పూర్తవుతుందని పూర్తి విశ్వాసంతో ఉన్నాం
రాజగోపాల్ రెడ్డి చెప్పినట్టుగానే సిపిఐ కాంగ్రెస్ పార్టీ ఐక్యంగా పనిచేస్తున్నాం
రాజకీయ పార్టీల మధ్య అవగాహన కుదిరాక అవగాహన ప్రకారం ముందుకెళ్తేనే ప్రజల విశ్వసిస్తారు
ఎమ్మెల్యేగా రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీగా నెల్లికంటి సత్యం ఇద్దరు కలిసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తారు
ఆదిపత్య పోరు ఉండదు
స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఇదే ఒరవడి కొనసాగిస్తాం
దేశం చాలా ప్రమాదకరమైన పరిస్థితులలో ఉంది దేశాన్ని రక్షించడం కోసం కమ్యూనిస్టులు కాంగ్రెస్ లు ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉంది
రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉంది
ఈ విషయాన్ని రాహుల్ గాంధీ గుర్తించారు జాతీయ కాంగ్రెస్ రాష్ట్ర కాంగ్రెస్ కమ్యూనిస్టులు కలిసి పనిచేయాల మునుగోడు నియోజకవర్గ సమస్యల పరిష్కారం కోసం కలిసి పని చేద్దాం...

# రజతోత్సవ సభకు పయనమైన బారసా శ్రేణులు

**- భారీ సంఖ్యలో బయలుదేరిన కార్యకర్తలు నాయకులు**
**- మండలం లో అన్ని తనై ముందుండి నడిపిన బారసా యువ నాయకుడు పిడుగు అభిరామ్ రెడ్డి**



తలమడుగు ఏప్రిల్ 27( నిజం చెపుతాం ప్రతినిధి ): వరంగల్ ఎల్కతుర్తి లో జరిగిన బారసా పార్టీ 25 వసంతాల రాజతోత్సవ సమావేశానికి మండలం నుండి భారీ సంఖ్య లో నాయకులు కార్యకర్తలు బయలుదేరారు. మండల కేంద్రం తో పాటు గ్రామ గ్రామాన బారసా శ్రేణులు తమ తమ వాహనాలలో పార్టీ సమావేశానికి పయనమయ్యారు ముందుగా గ్రామాల్లో బారసా పార్టీ జెండా ఆవిష్కరించి జై కెసిఆర్ జై జై కెసిఆర్ అనే నినాదాలు చేస్తూ డీజే సౌండ్స్ తో చిందులు వేశారు. తలమడుగు మండలం లో సభను విజయవంతం చెయ్యడానికి బారసా పార్టీ యువ నాయకుడు పిడుగు అభిరామ్ రెడ్డి అన్ని తను అయ్యి వ్యవహారించారు ఈ సమావేశానికి పక్షం రోజుల ముందు నుండే ప్రతి గ్రామం పర్యటిస్తూ వాల్ పెయింటింగ్ వాల్ పోస్టర్స్ విడుదల చేస్తూ సమావేశానికి అందరిని సిద్ధం చేశారు ముందు నుండే సౌమ్యుడు అందరి స్నేహశీలి గా పేరు గాంచిన అభిరామ్ రెడ్డి పార్టీ సమావేశానికి భారీ సంఖ్య లో కార్యకర్తలను నాయకులను తీసుకెళ్లడం లో సాఫలం అయ్యారు.

# ధరణి పోర్టల్ ఒకే కుటుంబంలో అనేక గొడవలు

**- ధరణి పోర్టల్ ఒకే కుటుంబంలో అనేకభూ భారతితో ల్యాండ్ సమస్యలు పరిష్కారం**
**- ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి**
**- క్షేత్రస్థాయిలో రెవిన్యూ సిబ్బంది చట్టాన్ని అమలు చేయాలి- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



తెలంగాణ పత్రిక,నల్లగొండ ఏప్రిల్ 27:భూ భారతి చట్టంపై అన్ని గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహించాలని నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి కోరారు.భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా ఆదివారం ఆయన నల్గొండ జిల్లా, నిడమనూరు మండల కేంద్రంలో నిర్వహించిన అవగాహన సదస్సు కు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.గతంలో ఉన్న ధరణి పోర్టల్ వల్ల అన్నదమ్ములు, కుటుంబ సభ్యుల మధ్య గొడవలు జరగడమే కాకుండా, గ్రామస్తుల మధ్య భూములకు సంబంధించిన గెట్ల పంచాయతీలు, ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారన్నారు. ఎలాంటి నియమ, నిబంధన లేకుండా ధరణి అవినీతి అక్రమాలకు అవకాశం ఇచ్చిందన్నారు.భూ సమస్యల పరిష్కారానికి రైతులు కోర్టుల చుట్టూ తిరిగి అలసిపోయారని తెలిపారు. వీటన్నిటిని దృష్టిలో ఉంచుకుని ధరణిని నిలిపివేసి కొత్త చట్టం తీసుకురావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం గడచిన ఏడాదిన్నర కాలంలో మేధావులు, అడ్వకేట్లు, ప్రజాప్రతినిధులు అందరితో సమాలోచనచేసి, చర్చించి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. భూ భారతి చట్టంలో ఎన్నో సవరణలు చేసి చివరికి చట్టాన్ని తేవడం జరిగిందని, భవిష్యత్తులో అవసరమైతే మళ్లీ సవరణలు చేస్తామని తెలిపారు. ధరణిలో ఎదుర్కొన్న సమస్యలన్నింటిని పరిష్కరించే భూ భారతి వంటి మంచి చట్టం పై ప్రతి గ్రామంలో రైతులకు అవగాహన కల్పించేందుకు అవగాహన సదస్సులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. అవసరమైతే తాము ఈ అవగాహన సదస్సులలో పాల్గొంటామన్నారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో రెవెన్యూ సిబ్బంది భూ భారతి చట్టాన్ని చిత్తశుద్ధితో అమలు చేయాలని, పారదర్శకంగా పనిచేయాలని ,ప్రతి గ్రామానికి వెళ్లి చట్టం పట్ల రైతులకు అవగాహన కల్పించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. భూ భారతి చట్టం అవగాహనలో భాగంగా ఇప్పటివరకు 30 మండలాలలో అవగాహన కార్యక్రమాలను పూర్తి చేసామని చెప్పారు. త్వరలోనే ప్రతి గ్రామానికి గ్రామ పాలన అధికారి వస్తారని వారు అవినీతికి పాల్పడకుండా చూడాల్సిన బాధ్యత తహసిల్దార్ పై ఉందన్నారు. అలాగే నిడమనూరు మండలంలో సర్వేయర్ల కొరత ఉందని ,దీనిని తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే భూ భారతి చట్టం లోని 8,13,16 విభాగాల ప్రకారం లైసెన్స్ సర్వేయర్లను నియమించనుందని తెలిపారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్, ఇన్చార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, తహసిల్దార్ కృష్ణయ్య భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు.మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యం, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు అంజయ్య, ఇతర ప్రజాప్రతినిధులు ,మండల అధికారులు ఈ అవగాహన సదస్సుకు హాజరయ్యారు.గొడవలు

# రజతోత్సవ సభకు బయలుదేరిన బారసా మండల నాయకులు



లోకేశ్వరం, ఏప్రిల్ 27( నిజం చెపుతాం ): ఆదివారం వరంగల్ ఎల్కతుర్తి లో జరిగిన బారసా పార్టీ 25 వసంతాల రాజతోత్సవ సమావేశానికి మండలం నుండి భారీ సంఖ్య లో నాయకులు కార్యకర్తలు బయలుదేరారు. మండల కేంద్రం తో పాటు గ్రామ గ్రామాన బారసా శ్రేణులు తమ తమ వాహనాలలో పార్టీ సమావేశానికి పయనమయ్యారు ముందుగా గ్రామాల్లో బారసా పార్టీ జెండా ఆవిష్కరించి జై కెసిఆర్ జై జై కెసిఆర్ అనే నినాదాలు చేస్తూ డీజే సౌండ్స్ తో చిందులు వేశారు. ఈ సమావేశానికి పక్షం రోజుల ముందు నుండే ప్రతి గ్రామం పర్యటిస్తూ వాల్ పెయింటింగ్ వాల్ పోస్టర్స్ విడుదల చేస్తూ సమావేశానికి అందరిని సిద్ధం చేశారు లోకేశ్వరం బారసా పార్టీ కార్యకర్తలు నాయకులు, సమావేశానికి భారీ సంఖ్య లో కార్యకర్తలను నాయకులను తీసుకెళ్లడం లో సాఫలం అయ్యారు.

# ఉగ్ర దాడి మృతులకు నివాళి...




శేర్లింగంపల్లి కొండాపూర్ డివిజన్ న్యూ హాఫిజ్ పెట్ ఏప్రిల్ 27( నిజం చెపుతాం న్యూస్ ) కొండాపూర్ డివిజన్ మార్తాండ నగర్ లొ జమ్మూ కాశ్మీర్లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడుల్లో మృతి చెందిన వారికి నివాళులు అర్పిస్తూ వారి ఆత్మ కు శాంతి చేకూరాలని మహమ్మద్ జలీల్ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు మహమ్మద్ బషీరుద్దీన్ మాట్లాడుతూ పర్యాటకులపై ఉగ్రదాడి అత్యంత హేమైనా చర్య అని అన్నారు కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులను కఠినమైన శిక్ష విధించాలని అన్నారు ఈ కార్యక్రమంలో లక్ష్మీ అక్క, ఆయేషా బేగం, మహమ్మద్ అహ్మద్, మహమ్మద్ రిజ్వాన్, అబ్దుల్ ఆహాద్, ప్రసాద్, యాదయ్య మరియు బస్తీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు అంబర్పేట్ డివిజన్ నుంచి భారీగా ప్రజలు



అంబర్పేట్: ఏప్రిల్28( నిజం చెపుతాం ) ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ లిఅంబర్ పెట్ నియోజకవర్గ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ నాయకత్వంలో లిఅంబర్పేట్ డివిజన్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పటేల్ నగర్ చౌరస్తాలో పార్టీ నాయకులు కార్యకర్తల తో కలిసి బిఆర్ఎస్ పార్టీ జెండాని ఆవిష్కరించి దాదాపు 1500 మందితో సభకు తరలి వెళ్లడం జరిగింది అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి జాఫర్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు మహిళా నాయకులు మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అన్ను ఇన్ఫ్రా ప్రాజెక్టులో ప్లాట్లు కొనుగోలు చేయొద్దు

**- రైతు మొకురోజు కృష్ణమాచారి..**



మాడ్గుల ఏప్రిల్ 27 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని ఆర్కపల్లి గ్రామ రెవెన్యూ శివారులో సర్వేనెంబర్ 244,245, 246లలో రియల్ ఎస్టేట్ కు చెందిన శ్రీ అన్ను ఇన్ఫ్రా కంపెనీకి చెందిన ఓ యజమాన్యం భూములను రైతుల వద్ద నుండి రిజిస్ట్రేషన్ చేసుకోకుండానే మార్కెట్ లో బ్రోచర్లు విడుదల చేయడం ఎంతవరకు సమంజసం అని గ్రామానికి చెందిన రైతు మొకురోజు కృష్ణమాచారి ఆరోపించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మా భూములను ఎలాంటి రియల్ ఎస్టేట్ కంపెనీలకు అమ్మలేదని ఆ భూములపై రియల్ ఎస్టేట్ కంపెనీ వారు బ్రోచర్లు విడుదల చేసి మార్కెట్ లో ప్లాట్లు అమ్మకానికి పెట్టడం వారికి తగదని ఆయన అన్నారు.మండలంలోని సమీప గ్రామాల ప్రజలు కానీ హైదరాబాద్ పరిసర ప్రాంత ప్రజలు కంపెనీ విడుదల చేసిన బ్రోచర్లకు మోసపోయి ప్లాట్లను కొనుగోలు చేయవద్దని మొకు రోజు కృష్ణమాచారి తెలిపారు.

# భూభారతితో నిర్దిష్ట గడువు లోపు భూ సమస్యల పరిష్కారం

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్:-27 నిర్దిష్ట గడువు లోపు రైతుల భూ సమస్యలను పరిష్కరించేలా రాష్ట్ర ప్రభుత్వం భూభారతి నూతన చట్టం ప్రవేశపెట్టిందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. ఆదివారం నిజామాబాద్ నార్త్, సౌత్ మండలాల పరిధిలోని రైతులకు అర్సపల్లిలోని గ్రామ చావిడిలో ఏర్పాటు చేసిన సదస్సులో భూభారతి చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధరణి చట్టం వల్ల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేలా రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర అంశాలను పొందుపరుస్తూ భూభారతి చట్టం తెచ్చిందని తెలిపారు. ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం ద్వారా రైతులు సెక్షన్ 4 లోని సబ్ సెక్షన్ లు 4, 5 ప్రకారం భూ రికార్డులను సవరణ చేసుకునే అవకాశం కల్పించారని సూచించారు. భూ విస్తీర్ణంలో మార్పులు, రికార్డులలో నమోదు కాని విస్తీర్ణాన్ని నమోదు చేయడం వంటి వాటిని తహసీల్దార్, ఆర్డీఓ, కలెక్టర్ స్థాయిలలో పరిశీలన జరిపి చేసేందుకు ప్రభుత్వం భూభారతి చట్టం ద్వారా అధికారాలు కల్పించిందని తెలిపారు. ఫలితంగా రైతులు తమ భూముల రికార్డులకు సంబంధించిన పొరపాట్లను స్థానికంగానే సరి చేసుకునేందుకు వెసులుబాటు కలుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ చట్టం అమలులోకి వచ్చిన ఏడాది కాలంలోపు రైతులు దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. ప్రస్తుతం పైలెట్ ప్రాతిపదికన రాష్ట్రంలోని నాలుగు మండలాలలో దీనిని ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారని, మే మొదటి వారంలో అన్ని జిల్లాలలో మొదటగా ఒక్కో మండలంలో దీనిని అమలు చేసి, క్షేత్రస్థాయిలో గమనించిన వివిధ అంశాలను బట్టి ప్రభుత్వం భుభారతి చట్టంలో అవసరమైన మార్పులు, చేర్పులు చేయనుందని వివరించారు. అనంతరం మే, జూన్ మాసాలలో అన్ని రెవెన్యూ గ్రామాలలో సదస్సులు ఏర్పాటు చేసి, భూ సమస్యలపై రైతుల నుంచి అధికారులు అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. రైతులు భూభారతి పోర్టల్ ద్వారా ఆన్లైన్ లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. వాటిని పరిశీలించి క్షేత్రస్థాయిలో సర్వే, విచారణ జరిపిన తర్వాతే భూమి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు.

## తిరువనంతపురం ఎయిర్‌పోర్ట్‌కు బాంబు బెదిరింపు... హై అలర్ట్

కేరళలోని తిరువనంతపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆదివారం కలకలం రేగింది. విమానాశ్రయానికి ఈ-మెయిల్ ద్వారా బాంబు బెదిరింపు రావడంతో అధికారులు ఒక్కసారిగా అప్రమత్తమయ్యారు. తక్షణమే భద్రతా చర్యలు చేపట్టి, విమానాశ్రయ ప్రాంగణంలో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు. విమానాశ్రయ అధికారుల కథనం ప్రకారం, ఆదివారం ఉదయం కార్యాలయానికి ఒక ఈ-మెయిల్ అందింది. అందులో విమానాశ్రయంలో బాంబు పెట్టినట్లు బెదిరింపు సందేశం ఉంది. ఈ సమాచారం అందుకున్న వెంటనే ఉన్నతాధికారులు, భద్రతా సంస్థలను అప్రమత్తం చేశారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా తక్షణమే అదనపు భద్రతా బలగాలను మోహరించారు. సమాచారం అందుకున్న వెంటనే బాంబు నిర్వీర్య దళాలు (బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్స్) రంగంలోకి దిగాయి. విమానాశ్రయంలోని అన్ని టెర్మినళ్లను, అనుమానాస్పద ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటూనే, భద్రతా తనిఖీలను ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. ఈ-మెయిల్ ఎక్కడి నుంచి వచ్చింది, ఎవరు పంపారు అనే విషయాలపై సైబర్ క్రైమ్ విభాగం దృష్టి సారించినట్లు తెలుస్తోంది. భద్రతా సంస్థలు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నాయి. ప్రస్తుతానికి విమానాశ్రయం మొత్తం భద్రతా బలగాల పర్యవేక్షణలో ఉంది. తనిఖీలు పూర్తయ్యే వరకు అప్రమత్తత కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## తెలంగాణ నూతన సీఎస్ గా కె.రామకృష్ణారావు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్)గా సీనియర్ ఐఏఎస్ అధికారి కె.రామకృష్ణారావు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం అధికారిక ఉత్తర్వులను జారీ చేసింది. రాష్ట్ర పరిపాలనలో అత్యంత కీలకమైన సీఎస్ పదవికి రామకృష్ణారావును ఎంపిక చేస్తూ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఈ నెల 30వ తేదీన పదవీ విరమణ చేయనున్నారు. ఆమె పదవీ కాలం ముగియనున్న నేపథ్యంలో, తెలంగాణ ప్రభుత్వం ముందుగానే కొత్త సీఎస్ నియామక ప్రక్రియను పూర్తి చేసింది. శాంతి కుమారి స్థానంలో కె.రామకృష్ణారావు బాధ్యతలు చేపట్టనున్నారు. 1991 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి అయిన రామకృష్ణారావు, ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. సుదీర్ఘ పాలనా అనుభవం కలిగిన ఆయన, గతంలో పలు ముఖ్యమైన శాఖల్లో పనిచేశారు. ఆర్థిక శాఖలో ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం, ఇప్పుడు అత్యున్నత పరిపాలనా పదవి అయిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి బాధ్యతలను అప్పగించింది. త్వరలోనే ఆయన నూతన పదవిలో బాధ్యతలు స్వీకరించనున్నారు.

## పహల్గామ్ ఉగ్రదాడి కేసు దర్యాప్తు ఎన్ఐఏ కి అప్పగింత

ఇప్పటివరకు ఈ కేసు దర్యాప్తును జమ్మూకశ్మీర్ పోలీసులు పర్యవేక్షించారు. అయితే, ఘటన తీవ్రత దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం దీనిని ఎన్ఐఏకి అప్పగించాలని నిర్ణయించింది. దాడి జరిగిన మరుసటి రోజైన ఏప్రిల్ 23 నుంచే ఎన్ఐఏ బృందాలు పహల్గామ్‌లోని ఘటనా స్థలంలో మోహరించాయి. ఐజీ, డీఐజీ, ఎస్పీ స్థాయి అధికారుల పర్యవేక్షణలో ఈ బృందాలు దర్యాప్తును ముమ్మరం చేశాయి. సుందరమైన పర్యాటక ప్రాంతమైన బైసరన్ లోయలో ఏప్రిల్ 22న జరిగిన ఈ భయానక దాడిని ప్రత్యక్షంగా చూసిన సాక్షులను ఎన్ఐఏ అధికారులు క్షుణ్ణంగా విచారిస్తున్నారు. సంఘటన జరిగిన తీరును, ఉగ్రవాదుల కదలికలను కూలంకషంగా అడిగి తెలుసుకుంటున్నారు. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం, ఉగ్రవాదులు పర్యాటకుల వద్దకు వచ్చి, వారి మతాన్ని అడిగి తెలుసుకుని, హిందువులని నిర్ధారించుకున్న తర్వాత కాల్పులు జరిపారని తెలిసింది. మృతుల్లో 25 మంది హిందూ పురుషులు ఉన్నారు. ఉగ్రవాదులు ఘటనా స్థలానికి ఎలా చేరుకున్నారు, దాడి తర్వాత ఎలా తప్పించుకున్నారు అనే కోణంలో ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను ఎన్ఐఏ బృందాలు నిశితంగా పరిశీలిస్తున్నాయి. ఫోరెన్సిక్ నిపుణుల సహాయంతో ఘటనా స్థలంలో లభించే ప్రతి చిన్న ఆధారాన్ని జాగ్రత్తగా సేకరిస్తున్నారు. దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిన ఈ దారుణ మారణకాండ వెనుక ఉన్న ఉగ్ర కుట్రను ఛేదించేందుకు ఎన్ఐఏ సమగ్ర దర్యాప్తు కొనసాగిస్తోంది. ఈ దాడికి పాల్పడిన ఉగ్రవాదులను పట్టుకునేందుకు భద్రతా బలగాలు ఇప్పటికే కశ్మీర్ లోయలో గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ క్రమంలో పలువురు అనుమానితులను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. అలాగే, గతంలో ప్రకటించిన పది మంది ఉగ్రవాదులకు చెందిన ఇళ్లను అధికారులు కూల్చివేశారు.

## కర్రెగుట్ట ఆపరేషన్: మావోల భారీ సొరంగం బట్టబయలు

దాదాపు వెయ్యి మంది మావోయిస్టులు ఒకేసారి తలదాచుకునేందుకు వీలుగా ఈ సొరంగం నిర్మించినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్నట్లు భావిస్తున్న ఈ సొరంగం లోపల విశ్రాంతి తీసుకోవడానికి ఏర్పాట్లు, మైదానం వంటి ప్రదేశాలతో పాటు కీలకమైన నీటి సదుపాయం కూడా ఉన్నట్లు భద్రతా బలగాలు గుర్తించాయి. ఈ ఆధారాలను బట్టి మావోయిస్టులు కొద్ది కాలంగా ఇక్కడే మకాం వేసి కార్యకలాపాలు సాగించి ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. మూడు రాష్ట్రాల (తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర) సరిహద్దుల్లో విస్తరించి ఉన్న కర్రెగుట్ట ప్రాంతం వ్యూహాత్మకంగా మావోయిస్టులకు కీలకమైనది. అయితే, భద్రతా బలగాల రాకను ముందుగానే పసిగట్టిన మావోయిస్టులు ఈ సొరంగాన్ని ఖాళీ చేసి వేరే ప్రాంతానికి మకాం మార్చినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం సుమారు 20,000 మంది భద్రతా సిబ్బంది ఈ ఆపరేషన్‌లో పాల్గొంటున్నారు. మావోయిస్టు అగ్రనేత మడావి హిడ్మా సహా పలువురు కీలక నేతలు ఈ ప్రాంతంలోనే ఉన్నారన్న నిఘా వర్గాల సమాచారంతో బలగాలు గాలింపును ముమ్మరం చేశాయి. ప్రతికూల వాతావరణం, ఎండ తీవ్రత, భారీ వర్షం వంటి సవాళ్లను ఎదుర్కొంటూ బలగాలు ఆపరేషన్‌ను కొనసాగిస్తున్నాయి. మరోవైపు, ఈ ఆపరేషన్‌ను తక్షణమే నిలిపివేసి, చర్చలు జరపాలని పౌరహక్కుల సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రస్తుతం కర్రెగుట్ట ప్రాంతం భద్రతా బలగాల ఆధీనంలోకి వస్తుండగా, ఆపరేషన్ ఉత్కంఠభరితంగా కొనసాగుతోంది.

# కాంగ్రెస్ పార్టీ అప్పుడూ విలనే... ఇప్పుడూ విలనే: ఎల్కతుర్తి సభలో కేసీఆర్

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు (కేసీఆర్) కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఆనాడైనా, ఈనాడైనా, ఏనాడైనా తెలంగాణకు అసలైన విలన్ నెంబర్ వన్ కాంగ్రెస్ పార్టీయేనని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకల సందర్భంగా వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఆదివారం నిర్వహించిన భారీ బహిరంగ సభలో కేసీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. తెలంగాణ ఉద్యమ చరిత్రను, కాంగ్రెస్ పార్టీ పాత్రను కేసీఆర్ తన ప్రసంగంలో ప్రధానంగా ప్రస్తావించారు. "తెలంగాణ హైదరాబాద్ స్టేట్‌గా ఉన్నప్పుడు, ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా బలవంతంగా ఆంధ్రతో కలిపింది కాంగ్రెస్ పార్టీ, ఆనాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ" అని కేసీఆర్ ఆరోపించారు. 1969లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడినప్పుడు, నాటి ఇందిరాగాంధీ ప్రభుత్వం 400 మంది తెలంగాణ బిడ్డలను పిట్టల్లా కాల్చి చంపిందని ఆయన విమర్శించారతెలంగాణ ఉద్యమ సమయంలో కాంగ్రెస్, టీడీపీ నేతల వైఖరిని కూడా కేసీఆర్ తప్పుబట్టారు. "ఆనాడు కాంగ్రెస్, టీడీపీలలో ఉన్న నాయకులు పదవుల కోసం పెదవులు మూశారే తప్ప, ఏనాడూ తెలంగాణ కోసం నోరు తెరిచి కొట్లాడలేదు. గులాబీ జెండా ఎగిరే వరకు కనీసం తెలంగాణ సోయిని కూడా వారు ప్రదర్శించలేకపోయారు" అని అన్నారు. బీఆర్ఎస్ బిడ్డలే తెలంగాణ కోసం పదవులను త్యాగం చేశారని, కానీ కాంగ్రెస్ నాయకులు పదవుల కోసం తెలంగాణను ఆగం చేశారని కేసీఆర్ పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో శాసనసభలో 'తెలంగాణ' పదాన్నే నిషేధించారని, స్పీకర్ ద్వారా రూలింగ్ ఇప్పించారని ఆయన గుర్తు చేసుకున్నారు. ఎమ్మెల్యే ప్రణయ్ భాస్కర్ 'తెలంగాణ' అంటే.. దాన్ని కూడా నేరంగా పరిగణించే ప్రయత్నం జరిగిందని వివరించారు. 2001 తర్వాత తెలంగాణ ఉద్యమం పుంజుకున్నప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీ నమ్మించి మోసం చేసిందని కేసీఆర్ ఆరోపించారు. "మన బలాన్ని, ఊపును చూసి పొత్తు పెట్టుకొని తెలంగాణ ఇస్తామని నమ్మబలికి, 14 సంవత్సరాలు ఏడిపించారు. వాళ్ల మోసాన్ని కప్పిపుచ్చుకోవడానికి ప్రయత్నించారు. పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు కాంగ్రెస్ గొంతు పట్టుకుంటే తప్ప దిగిరాలేదు. ప్రకటన చేసి మళ్లీ వెనక్కి వెళ్లారు. సకల జనుల సమ్మె, సాగర హారాలు, వంటా వార్పులు వంటి అనేక పోరాటాల తర్వాత, రాజకీయ అవసరాల రీత్యానే తప్పనిసరి పరిస్థితుల్లో తెలంగాణ ఇచ్చారు" అని కేసీఆర్ అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ సాధించిన ప్రగతిని కేసీఆర్ వివరించారు. "ప్రజలు మాకు అధికారం ఇచ్చింది అనుభవించడానికి కాదు, బాధ్యతగా తీసుకున్నాం. ఒకప్పుడు వెనుకబడిన, ఎగతాళి చేయబడ్డ ప్రాంతంగా ఉన్న తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాం. రూ. 90 వేలుగా ఉన్న తలసరి ఆదాయాన్ని రూ. 3.50 లక్షలకు పెంచాం. జీఎస్‌డీపీలో దేశంలోనే రాష్ట్రాన్ని నెంబర్ వన్‌గా నిలిపాం. అనేక పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసుకున్నాం" అని కేసీఆర్ తెలిపారు. బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ సభ వేదికగా కేసీఆర్ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేస్తూ, తమ ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించారు. "ప్రభుత్వ స్థలాల్లో పేదలు తెలియక గుడిసెలు వేసుకుంటే, 'హైడ్రా' పేరుతో బుల్డోజర్లతో కూల్చేస్తున్నారు. గతంలో మేము చెరువుల పునరుద్ధరణకు వాడిన బుల్డోజర్లు, నేడు పేదల నివాసాలను నేలమట్టం చేస్తున్నాయి. ఇది చూస్తూ ఊరుకోవద్దు, పోరాడాలి," అని కేసీఆర్ అన్నారు. తమ ప్రభుత్వం గతంలో లక్షలాది మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో వెనక్కి పోయిందని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. "దేశంలో అగ్రస్థానంలో నిలిపిన రాష్ట్రాన్ని కిందికి తీసుకెళ్లారు. ఏడాది చూశాం, ఇక మిగిలింది రెండున్నరేళ్లే. ప్రజలు ఆవేశంతో కాకుండా ఆలోచనతో, వ్యూహాత్మకంగా పనిచేయాలి. ముల్లును ముల్లుతోనే తీయాలి," అని సూచించారు. ప్రభుత్వ అసమర్థత వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దిగజారిందని, భూముల ధరలు పడిపోయాయని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో దాదాపు పూర్తయిన గౌరెల్లి, పాలమూరు ప్రాజెక్టుల పనులను ప్రస్తుత ప్రభుత్వం ఎందుకు పూర్తి చేయడం లేదని ప్రశ్నించారు. పేదల కోసం తాము ప్రవేశపెట్టిన కేసీఆర్ కిట్, అమ్మ ఒడి వంటి పథకాలను నిలిపివేయడాన్ని కేసీఆర్ తీవ్రంగా తప్పుపట్టారు. "కేసీఆర్ కిట్ పేదల కోసం, అమ్మ ఒడి గర్భిణుల సౌకర్యం కోసం. వీటిని బంద్ చేస్తారా? కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలనే దురుద్దేశం కనిపిస్తోంది," అని ధ్వజమెత్తారు. గతంలో తాము వైఎస్సార్ ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీని కొనసాగించామని గుర్తు చేస్తూ, ప్రస్తుత ప్రభుత్వ వైఖరిని విమర్శించారు. ఈ ప్రభుత్వ తీరుపై పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఇక, ఛత్తీస్ గఢ్, తెలంగాణ సరిహద్దులో కేంద్ర బలగాలు చేపట్టిన ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలని కేసీఆర్ డిమాండ్ చేశారు. చేతిలో సైన్యం ఉందని చెప్పి యువతను, గిరిజనులను ఊచకోత కోయడం సరికాదని అన్నారు. మావోయిస్టులతో ప్రభుత్వం చర్చలు జరపాలని స్పష్టం చేశారు.

## ఉగ్రదాడి దోషులను వదిలిపెట్టం: నరేంద్ర మోదీ

ఉగ్రవాద దాడి చిత్రాలను చూసిన తర్వాత ప్రతి భారతీయుడు ఆగ్రహంతో రగిలిపోతున్నాడని తాను అర్థం చేసుకోగలనని ప్రధాని అన్నారు. "ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే వారి నిరాశకు, పిరికితనానికి పహల్గామ్ దాడి అద్దం పడుతోంది" అని ఆయన పేర్కొన్నారు. కశ్మీర్‌లో శాంతియుత వాతావరణం నెలకొంటున్న తరుణంలో, పాఠశాలలు, కళాశాలలు తిరిగి కళకళలాడుతున్న వేళ, అభివృద్ధి పనులు ఊపందుకున్న సమయంలో, ప్రజాస్వామ్యం బలపడుతున్నప్పుడు, పర్యాటకుల సంఖ్య రికార్డు స్థాయిలో పెరుగుతున్నప్పుడు, యువతకు కొత్త అవకాశాలు లభిస్తున్నప్పుడు.. దేశ శత్రువులకు, జమ్మూకశ్మీర్ శత్రువులకు ఇదంతా నచ్చలేదని ప్రధాని విమర్శించారు. "కశ్మీర్‌ను మళ్లీ నాశనం చేయాలనే ఉద్దేశ్యంతోనే ఉగ్రవాదులు, వారి యజమానులు ఇంత పెద్ద కుట్ర పన్నారు" అని మోదీ ఆరోపించారు. ఉగ్రవాదంపై జరుగుతున్న ఈ యుద్ధంలో 140 కోట్ల మంది భారతీయుల ఐక్యతే దేశానికి అతిపెద్ద బలమని ప్రధాని నొక్కిచెప్పారు. "ఈ ఐక్యతే ఉగ్రవాదంపై మన నిర్ణయాత్మక పోరాటానికి ఆధారం. ఈ సవాలును ఎదుర్కోవడానికి మన సంకల్పాన్ని మరింత బలోపేతం చేసుకోవాలి. ఒక దేశంగా మనం బలమైన సంకల్ప శక్తిని ప్రదర్శించాలి. ఈ ఉగ్రదాడి తర్వాత యావత్ దేశం ఒకే గొంతుకతో మాట్లాడుతున్న విషయాన్ని నేడు ప్రపంచం గమనిస్తోంది" అని ఆయన అన్నారు. ఈ దాడి ఘటనపై ప్రపంచవ్యాప్తంగా వస్తున్న సంతాప సందేశాలను ప్రధాని ప్రస్తావించారు. "భారతీయులమైన మనం అనుభవిస్తున్న ఆగ్రహాన్నే యావత్ ప్రపంచం కూడా అనుభవిస్తోంది. ఉగ్రదాడి తర్వాత ప్రపంచవ్యాప్తంగా సంతాప సందేశాలు వెల్లువెత్తుతున్నాయి. ప్రపంచ నాయకుల నుంచి నాకు ఫోన్ కాల్స్, సందేశాలు అందాయి. వారంతా ఈ ఘోరమైన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు సంతాపం తెలిపారు. ఉగ్రవాదంపై మన పోరాటంలో 140 కోట్ల మంది భారతీయులతో యావత్ ప్రపంచం నిలుస్తోంది" అని మోదీ వివరించారు.

## రాష్ట్ర అప్పులకు గత బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని ఆరోపణ

మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్‌లతో కలిసి పొంగులేటి నేడు హైదరాబాద్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. కేసీఆర్ తీరును తీవ్రంగా తప్పుబట్టారు. కేసీఆర్ ప్రసంగంలో మంచి సలహాలు, సూచనలు ఉంటాయని ఆశించామని, కానీ కడుపంతా విషం నింపుకొని మాట్లాడటం బాధ కలిగించిందని పొంగులేటి అన్నారు. "తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను విలన్‌గా చిత్రీకరిస్తారా? రెండుసార్లు అధికారం ఇస్తే రాష్ట్రాన్ని ఎలా కొల్లగొట్టారో ప్రజలు గమనించారు. గత సీఎం పాలన వల్లే ధనిక రాష్ట్రం అప్పుల పాలైంది. అయినా మేము ప్రజలకు సంక్షేమం అందిస్తున్నాం" అని ఆయన తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక జరిగిన ఐదారు అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ కేవలం రెండుసార్లే హాజరయ్యారని, అధికారంలో ఉన్నప్పుడు సచివాలయానికి కూడా వెళ్లలేదని విమర్శించారు. "కేసీఆర్ దొరలా పరిపాలిస్తే, మా ప్రభుత్వం ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలకు అందుబాటులో ఉంది. కాంగ్రెస్ అందిస్తున్న మంచి పాలనను తట్టుకోలేకే కేసీఆర్ విషం కక్కుతున్నారు" అని పొంగులేటి మండిపడ్డారు. గతంలో వరి వేస్తే ఉరి అన్న కేసీఆర్, తానే 150 ఎకరాల్లో వరి పండించారని, ఆయన మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లున్నాయని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు రూ. 82 వేల కోట్లు బకాయిలు పెట్టిందని, సర్పంచులకు తమ ప్రభుత్వం బకాయిలు పెట్టిందని కేసీఆర్ అనడం హాస్యాస్పదమని, తమ ప్రభుత్వం వచ్చాక ఇంకా సర్పంచ్ ఎన్నికలే జరగలేదని, వారు ఒక్క రూపాయి పని కూడా చేయలేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ సభకు ఆటంకాలు సృష్టించామన్న ఆరోపణలను ఖండించారు. తాము అడ్డుకుంటే సభ జరిగేదా అని ప్రశ్నించారు. యూనివర్సిటీ ఆస్తులు అమ్ముతున్నామన్న ఆరోపణల్లో నిజం లేదని, ధరణి పోర్టల్ లో జరిగిన కుంభకోణాల గురించి, ప్రభుత్వం పేదలకు ఇస్తున్న సన్నబియ్యం గురించి కేసీఆర్ ఎందుకు మాట్లాడలేదని నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్టు విఫలమైందని జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక ఇచ్చినా దాని గురించి ప్రస్తావించకపోవడం విడ్డూరమన్నారు. ఏ అంశంపైనైనా అసెంబ్లీలో చర్చకు సిద్ధమని, కేసీఆర్ తేదీ చెప్పాలని సవాల్ విసిరారు. భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని బీసీ నేతకు ఇవ్వాలని, దళితుడికి కనీసం ప్రతిపక్ష నేత హోదా అయినా ఇవ్వలేదని విమర్శించారు. కేసీఆర్ పగటి కలలు కంటున్నారని, మళ్లీ సీఎం అవుతాననే భ్రమలో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని పొంగులేటి అన్నారు. ప్రజలు ఓడించినా కేసీఆర్‌లో గర్వం ఇంకా తగ్గలేదని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యాఖ్యానించారు. పార్టీ వేదికపై కేసీఆర్ తప్ప మరెవరూ మాట్లాడకపోవడం ఆయన నిరంకుశత్వానికి నిదర్శనమన్నారు. భారాస నేతలు నిజాయితీపరులైతే పార్టీ ఖాతాలో వేల కోట్లు ఎలా ఉన్నాయని ప్రశ్నించారు. కేసీఆర్ అవకాశవాదిలా మాట్లాడారని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. సోనియా గాంధీ వల్లే తెలంగాణ వచ్చిందని గతంలో అన్న కేసీఆర్, ఇవాళ ఆమెను విలన్‌గా చిత్రీకరించడం అవకాశవాదమని అన్నారు. అధికారం పోయిందనే అక్కసుతోనే కేసీఆర్ మాట్లాడుతున్నారని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క విమర్శించారు. అధికారం పోయాక కుటుంబంలో వస్తున్న చీలికలపైనే కేసీఆర్ బాధపడుతున్నారు తప్ప ప్రజల గురించి కాదని అన్నారు. తమ ప్రభుత్వం 15 నెలల్లో 59 వేల ఉద్యోగాలు ఇచ్చిందని గుర్తు చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తే అవమానిస్తున్నారని, గతంలో పోలీసు వ్యవస్థను కేసీఆర్ అంత దారుణంగా ఎవరూ వాడుకోలేదని ఆరోపించారు.

## అటారీ-వాఘా బోర్డర్ వద్ద భావోద్వేగ దృశ్యాలు...

**- పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్-పాక్ ప్రయాణ ఆంక్షలు**

**- భారత పాస్‌పోర్ట్‌లున్న తల్లులను పాక్ వెళ్లకుండా నిలిపివేత**

**- పాక్ పౌరసత్వం ఉన్న పిల్లలు, భర్తలతో విడిపోయిన భారతీయ మహిళలు**

**- అటారీ-వాఘా సరిహద్దు వద్ద కుటుంబాల కన్నీటి వీడ్కోలు**

**- ఉగ్రవాదులను శిక్షించాలి, తమను విడదీయవద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి**

పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్థాన్ మధ్య రాకపోకలపై విధించిన ఆంక్షలు పలు కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపాయి. పాకిస్థానీ భర్తలను వివాహం చేసుకున్న భారతీయ మహిళలు, తమ పిల్లలతో సహా పాకిస్థాన్‌కు తిరిగి వెళ్లేందుకు ప్రయత్నించగా, సరిహద్దు అధికారులు వారిని నిలిపివేశారు. భారత పాస్‌పోర్ట్ కలిగి ఉండటమే ఇందుకు కారణంగా మారింది. దీంతో పాకిస్థాన్ పౌరసత్వం కలిగిన పిల్లలు, కట్టుకున్న భర్తలు తల్లులను ఇక్కడే వదిలి భారంగా పాక్‌కు పయనమయ్యారు. పంజాబ్‌లోని అటారీ-వాఘా సరిహద్దు వద్ద ఈ హృదయ విదారక దృశ్యాలు చోటుచేసుకున్నాయి. రెండు కుటుంబాల వ్యధవివరాల్లోకి వెళితే, పాకిస్థాన్‌కు చెందిన మహ్మద్ ఇర్ఫాన్‌ను భారతీయ మహిళ నబీలా చాలా ఏళ్ల క్రితం వివాహం చేసుకున్నారు. ఢిల్లీలో ఉన్న తన తల్లిని చూసేందుకు నబీలా, తన భర్త, పిల్లలతో కలిసి భారత్‌కు వచ్చారు. అయితే, పహల్గామ్ దాడి తర్వాత పరిస్థితులు మారాయి. పాకిస్థాన్ పౌరులు తిరిగి తమ దేశానికి వెళ్లాలని ప్రభుత్వం ఆదేశించడంతో సమస్య మొదలైంది. నబీలా వద్ద భారత పాస్‌పోర్ట్ ఉండటంతో, ఆమెను పాకిస్థాన్ వెళ్లేందుకు అధికారులు అనుమతించలేదు. ఫలితంగా, పాక్ పౌరసత్వం ఉన్న ఆమె పిల్లలు 11 ఏళ్ల జైనాబ్, 8 ఏళ్ల జెనీష్‌లను తండ్రి మహ్మద్ ఇర్ఫాన్ వెంట పాకిస్థాన్‌కు తీసుకెళ్లాల్సి వచ్చింది. తల్లిని విడిచి వెళ్లలేక ఆ చిన్నారులు కన్నీరుమున్నీరయ్యారు. ఇలాంటిదే మరో ఘటనలో, 18 ఏళ్లుగా కరాచీలో నివసిస్తున్న మహ్మద్ ఇమ్రాన్, షర్మీన్ దంపతులు తమ కుమార్తెలతో భారత్‌కు వచ్చారు. షర్మీన్‌కు భారత పాస్‌పోర్ట్ ఉండటంతో ఆమెను కూడా అధికారులు పాక్‌కు వెళ్లేందుకు నిరాకరించారు. భర్త ఇమ్రాన్, పాక్ పౌరసత్వం ఉన్న కుమార్తెలను తీసుకుని వెనుదిరిగాడు. తల్లి లేకుండా వెళ్లాల్సి రావడంతో పిల్లలు తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ప్రభుత్వానికి కుటుంబాల విజ్ఞప్తిఈ సందర్భంగా బాధిత కుటుంబాలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాయి. "భారత పాస్‌పోర్ట్ ఉన్నవారిని పాకిస్థాన్ వెళ్లకుండా అడ్డుకుంటున్నారు. నా భర్త, పిల్లలు పాకిస్థాన్ పౌరులు. వారిని పంపించి, నన్ను ఇక్కడ ఆపేస్తే నేనెలా బతకాలి?" అని ఓ భారతీయ మహిళ కన్నీటితో ప్రశ్నించారు. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతల కారణంగా అమాయక కుటుంబాలను విడదీయడం సరికాదని వారు వాపోయారు. "ఉగ్రవాదులను కఠినంగా శిక్షించండి, అంతేకానీ వీసాలు ఉండి, చట్టబద్ధంగా వివాహాలు చేసుకున్న మాలాంటి వారిని విడదీయకండి" అని వారు భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అటారీ-వాఘా సరిహద్దు వద్ద ఉన్న మరో వ్యక్తి మాట్లాడుతూ, "చెల్లుబాటు అయ్యే వీసా ఉండి, అక్కడ వివాహం చేసుకున్న వారిని వెళ్లనివ్వాలి" అని కోరారు. ప్రభుత్వ నిబంధనలు అమాయక కుటుంబాల పాలిట శాపంగా మారాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.